# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## పద్నాలగవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 14

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

14

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

قَالَ رُسُوۡلُ اللّٰه: خَيۡرُكُمۡ مَنۡ تَعَلَّمَ الۡقُرۡآنَ وَ عَلَّمَهٗ‘ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## పద్నాల్గవ భాగం - రుబమాయువద్దుల్లజీన

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

**14**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

قَالَ رُسُوۡلُ اللّٰه: خَيۡرُكُمۡ مَنۡ تَعَلَّمَ الۡقُرۡآنَ وَ عَلَّمَه‘ (بخاری)

*ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ*

*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)*

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# పద్నాల్గవ భాగం - రుబమాయవద్దుల్లజీన

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇ దా ర  ఫి క్రె  ఆ ఖి ర త్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు



Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

## అనువాదం 2-44

2. తిరస్కరిస్తున్న అవిశ్వాసులే అప్పుడు పశ్చాత్తాప పడుతూ ''అయ్యో! మేము ముస్లిములమయి వుంటే ఎంత బాగుండేది'' అని అనే సమయం ఎంతో దూరంలో లేదు. 3. తినడానికి, తాగడానికి సుఖాలు అనుభవించడానికి లేనిపోని ఆశలు వారిని భ్రమలో పడవేసి ఉంచడానికి వారిని వదిలిపెట్టు. అతి త్వరలోనే వారు తెలుసుకుంటారు. 4. మేము ఇంతకు పూర్వం నాశనం చేసిన ప్రతి పట్టణానికీ ఒక ప్రత్యేకమయిన కార్యాచరణ వ్యవధి ఇదివరకే వ్రాయబడి వుంది. 5. ఏ జాతి అయినా తన నిర్దిష్ట కాలానికి ముందు నాశనము కాదు ఆ తరువాత తప్పించుకోనూ లేదు. 6. అవిశ్వాసులు ఇలా అంటున్నారు. '' ఓ జ్ఞాపిక అవతరించిన మనిషీ! నీవు నిజంగానే పిచ్చివాడవు. 7. నీవు సత్యవంతుడవైతే దైవదూతలను మా ముందుకు ఎందుకు తీసుకురావు ? (8) మేము దైవదూతలను అనవసరంగా అవతరింప చెయ్యము. సత్యంతో తప్ప అప్పుడు వారికి ఎంతమాత్రం వ్యవధి ఇవ్వడం జరగదు. (9) ఈ గ్రంధాన్ని మేమే అవతరింప జేశాము. స్వయంగా మేమే దాన్ని రక్షిస్తాము. (10) ఓ ప్రవక్తా! మేము నీకు పూర్వం గతించిన అనేక జాతులవద్దకు ప్రవక్తలను పంపి వున్నాము. (11) వారివద్దకు ఏ ప్రవక్త వచ్చినా వారు అతనిపట్ల ఎగతాళిగా ప్రవర్తించారు. (12) మేము దోషుల హృదయాల్లో ఇలాంటి విషయాలనే ప్రవేశింపజేస్తాము (13) దానివల్ల వారు అతన్ని విశ్వసించరు. పూర్వకాలంనుండి కూడా ఈ విధంగానే జరుగుతూ వస్తూంది. (14) ఒకవేళ మేము వారికొరకు ఏదైనా ఆకాశద్వారాన్ని తెరిచినా, అందులోకి ఎక్కి పోతూ ఉన్నప్పుడు (15) కూడా వారు ఇలానే అంటారు. ''మాకళ్ళు మోసపోతున్నాయి. మాపై మంత్రజాలం ప్రయోగించబడింది. (16) మేము ఆకాశంలో ధృఢమైన ఎన్నో కోటలను నిర్మించాము. చూపరులకోసం వాటిని అలంకరించాము (17) శాపగ్రస్తుడైన ప్రతి షైతాను నుండి వాటిని సురక్షితం చేశాము (18) దొంగచాటుగా ఏదైనా వినడం జరిగితే మహా అగ్నిజ్వాల ఒకటి వాణ్ని వెంటాడుతుంది తప్ప (19) మేము భూమిని పరిచాము. అందులో కొండలను పాతాము. అందులో అనేక రకాల చెట్లు చేమలును తగిన పరిమాణంలో మొలకింపచేశాము. 20) ఇంకా అందులో మీకూ మీరు పోషించని అనేక ఇతర ప్రాణుల కొరకు జీవనోపాధికి వనరులను ఏర్పాటు చేశాము. (21) మావద్ద

رُبَمَا يَوَدُّ الَّذِينَ كَفَرُوا لَوْ كَانُوا مُسْلِمِينَ ۝٢
ذَرْهُمْ يَأْكُلُوا وَيَتَمَتَّعُوا وَيُلْهِهِمُ الْأَمَلُ فَسَوْفَ
يَعْلَمُونَ ۝٣ وَمَا أَهْلَكْنَا مِنْ قَرْيَةٍ إِلَّا وَلَهَا
كِتَابٌ مَعْلُومٌ ۝٤ مَا تَسْبِقُ مِنْ أُمَّةٍ أَجَلَهَا وَمَا
يَسْتَأْخِرُونَ ۝٥ وَقَالُوا يَا أَيُّهَا الَّذِي نُزِّلَ عَلَيْهِ
الذِّكْرُ إِنَّكَ لَمَجْنُونٌ ۝٦ لَوْ مَا تَأْتِينَا بِالْمَلَائِكَةِ
إِنْ كُنْتَ مِنَ الصَّادِقِينَ ۝٧ مَا نُنَزِّلُ الْمَلَائِكَةَ
إِلَّا بِالْحَقِّ وَمَا كَانُوا إِذًا مُنْظَرِينَ ۝٨ إِنَّا نَحْنُ
نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ۝٩ وَلَقَدْ أَرْسَلْنَا
مِنْ قَبْلِكَ فِي شِيَعِ الْأَوَّلِينَ ۝١٠ وَمَا يَأْتِيهِمْ مِنْ
رَسُولٍ إِلَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ۝١١ كَذَٰلِكَ نَسْلُكُهُ
فِي قُلُوبِ الْمُجْرِمِينَ ۝١٢ لَا يُؤْمِنُونَ بِهِ وَقَدْ خَلَتْ
سُنَّةُ الْأَوَّلِينَ ۝١٣ وَلَوْ فَتَحْنَا عَلَيْهِمْ بَابًا مِنَ السَّمَاءِ
فَظَلُّوا فِيهِ يَعْرُجُونَ ۝١٤ لَقَالُوا إِنَّمَا سُكِّرَتْ
أَبْصَارُنَا بَلْ نَحْنُ قَوْمٌ مَسْحُورُونَ ۝١٥ وَلَقَدْ
جَعَلْنَا فِي السَّمَاءِ بُرُوجًا وَزَيَّنَّاهَا لِلنَّاظِرِينَ ۝١٦ وَ
حَفِظْنَاهَا مِنْ كُلِّ شَيْطَانٍ رَجِيمٍ ۝١٧ إِلَّا مَنِ اسْتَرَقَ
السَّمْعَ فَأَتْبَعَهُ شِهَابٌ مُبِينٌ ۝١٨ وَالْأَرْضَ مَدَدْنَاهَا
وَأَلْقَيْنَا فِيهَا رَوَاسِيَ وَأَنْبَتْنَا فِيهَا مِنْ كُلِّ شَيْءٍ
مَوْزُونٍ ۝١٩ وَجَعَلْنَا لَكُمْ فِيهَا مَعَايِشَ وَمَنْ
لَسْتُمْ لَهُ بِرَازِقِينَ ۝٢٠ وَإِنْ مِنْ شَيْءٍ إِلَّا عِنْدَنَا
خَزَائِنُهُ وَمَا نُنَزِّلُهُ إِلَّا بِقَدَرٍ مَعْلُومٍ ۝٢١

ప్రతివస్తువు పుష్కలంగా వున్నాయి. మేము ఏ వస్తువునైనా ఒక నిర్ణీత పరిమాణంలో అవతరింపచేస్తాము. (22) ఉత్పత్తికి కారకులైన గాలులను మేమే పంపుతున్నాము. ఆతరువాత ఆకాశంనుండి నీళ్ళను వర్షింపచేస్తున్నాము. ఆ నీళ్ళను మీకు తనివి తీరా త్రాపిస్తున్నాము. అయితే మీరు వాటికి యజమానులు కారు. (23) జీవన్మరణాలను ప్రసాదిస్తున్నది మేమే. అన్నిటికీ మేమే వారసులము. (24) మీకు పూర్వం గతించిన వారి గురించి కూడా మాకు తెలుసు. వీరి తర్వాత వచ్చేవారి గురించి కూడా తెలుసు. (25) నిస్సందేహంగా నీ ప్రభువు వారందరినీ సమావేశపరుస్తాడు. ఆయన వివేకవంతుడు, అన్నీ తెలిసిన వాడూను. (26) మేము మానవుణ్ణి కుళ్ళిన మట్టియొక్క ఎండిన గారతో సృష్టించాము. (27) అంతకుముందు జిన్నాతులను మేము తీవ్రమైన ఉష్ణజ్వాలతో సృష్టించి వున్నాము. (28) నీ ప్రభువు దైవదూతలతో ఇలా అన్న సమయాన్ని గుర్తుకు తెచ్చుకో! నేను కుళ్ళిన మట్టియొక్క ఎండిన గారతో ఒక మానవుణ్ణి సృష్టిస్తున్నాను. (29) నేను అతన్ని పూర్తిగా తయారుచేసి అతనిలో కొండంత నా ఆత్మను ఊదినప్పుడు, మీరంతా అతనిముందు సాష్టాంగ పడాలి. (30) అప్పుడు దైవదూతలందరూ కలసి సాష్టాంగపడ్డారు. (31) ఒక ఇబ్లీసు తప్ప, అతడు సాష్టాంగ పడేవారితో చేరడానికి తిరస్కరించాడు. (32) ప్రభువు ఇలా ప్రశ్నించాడు. ''ఓ ఇబ్లీసు! నీకేమమయిందని నీవు సాష్టాంగపడేవారితో చేరలేదు''? (33) అతడు ఇలా అన్నాడు : కుళ్ళిన మట్టియొక్క ఎండిన గారతో నీవు సృష్టించిన ఈ మనిషికి సాష్టాంగ పడడం నాకు తగదు'' (34) ప్రభువు ఇలా ఆజ్ఞాపించాడు. అయితే సరే ఇక్కడినుండి వెళ్ళిపో, నీవు బహిష్కరించబడ్డావు. (35) నీపై శాపం తీర్పు దినం వరకూ ఉంటుంది. (36) అతడు ఇలా విన్నవించుకొన్నాడు. ''ఓ నా ప్రభూ! ఈ మానవులందరూ మళ్ళీ లేపబడే దినం వరకూ నాకు వ్యవధినివ్వు'' (37) ఇలా సెలవిచ్చాడు : ఆరోజు వరకు నీకు వ్యవధి ఇవ్వబడుతోంది. (38) మాకు తెలిసి ఉన్న సమయం రోజు (39) ఇలా అన్నాడు ''నా ప్రభూ! నీవు నన్ను మార్గ భ్రష్టతకు గురిచేసినందుకు నేను వారికొరకు మనస్సును మోహింపచేసే విషయాలను భూమిలో సృష్టించి వారందరినీ మార్గ భ్రష్టతకు గురిచేస్తాను. (40) అయితే వారిలో నీ ప్రత్యేక దాసులను తప్ప (41) ఇలా సెలవిచ్చాడు''సరే ఇదే నన్ను చేరే రుజుమార్గం. (42)

وَاَرۡسَلۡنَا
الرِّيٰحَ لَوَاقِحَ فَاَنۡزَلۡنَا مِنَ السَّمَآءِ مَآءً فَاَسۡقَيۡنٰكُمُوۡهُ ۚ
وَمَاۤ اَنۡتُمۡ لَهٗ بِخٰزِنِيۡنَ ﴿۲۲﴾ وَاِنَّا لَنَحۡنُ نُحۡیٖ وَ
نُمِيۡتُ وَنَحۡنُ الۡوٰرِثُوۡنَ ﴿۲۳﴾ وَلَقَدۡ عَلِمۡنَا
الۡمُسۡتَقۡدِمِيۡنَ مِنۡكُمۡ وَلَقَدۡ عَلِمۡنَا الۡمُسۡتَاۡخِرِيۡنَ ﴿۲۴﴾
وَاِنَّ رَبَّكَ هُوَ يَحۡشُرُهُمۡ ؕ اِنَّهٗ حَكِيۡمٌ عَلِيۡمٌ ﴿۲۵﴾ وَلَقَدۡ
خَلَقۡنَا الۡاِنۡسَانَ مِنۡ صَلۡصَالٍ مِّنۡ حَمَاٍ مَّسۡنُوۡنٍ ﴿۲۶﴾
وَالۡجَآنَّ خَلَقۡنٰهُ مِنۡ قَبۡلُ مِنۡ نَّارِ السَّمُوۡمِ ﴿۲۷﴾ وَاِذۡ
قَالَ رَبُّكَ لِلۡمَلٰٓئِكَةِ اِنِّىۡ خَالِـقٌ ۢ بَشَرًا مِّنۡ
صَلۡصَالٍ مِّنۡ حَمَاٍ مَّسۡنُوۡنٍ ﴿۲۸﴾ فَاِذَا سَوَّيۡتُهٗ وَنَفَخۡتُ
فِيۡهِ مِنۡ رُّوۡحِىۡ فَقَعُوۡا لَهٗ سٰجِدِيۡنَ ﴿۲۹﴾ فَسَجَدَ الۡمَلٰٓئِكَةُ
كُلُّهُمۡ اَجۡمَعُوۡنَ ﴿۳۰﴾ اِلَّاۤ اِبۡلِيۡسَ ؕ اَبٰٓى اَنۡ يَّكُوۡنَ مَعَ
السّٰجِدِيۡنَ ﴿۳۱﴾ قَالَ يٰۤاِبۡلِيۡسُ مَا لَكَ اَلَّا تَكُوۡنَ مَعَ
السّٰجِدِيۡنَ ﴿۳۲﴾ قَالَ لَمۡ اَكُنۡ لِّاَسۡجُدَ لِبَشَرٍ خَلَقۡتَهٗ
مِنۡ صَلۡصَالٍ مِّنۡ حَمَاٍ مَّسۡنُوۡنٍ ﴿۳۳﴾ قَالَ فَاخۡرُجۡ مِنۡهَا
فَاِنَّكَ رَجِيۡمٌ ﴿۳۴﴾ وَّاِنَّ عَلَيۡكَ اللَّعۡنَةَ اِلٰى يَوۡمِ
الدِّيۡنِ ﴿۳۵﴾ قَالَ رَبِّ فَاَنۡظِرۡنِىۡۤ اِلٰى يَوۡمِ يُبۡعَثُوۡنَ ﴿۳۶﴾
قَالَ فَاِنَّكَ مِنَ الۡمُنۡظَرِيۡنَ ﴿۳۷﴾ اِلٰى يَوۡمِ الۡوَقۡتِ
الۡمَعۡلُوۡمِ ﴿۳۸﴾ قَالَ رَبِّ بِمَاۤ اَغۡوَيۡتَنِىۡ لَاُزَيِّنَنَّ لَهُمۡ
فِى الۡاَرۡضِ وَلَاُغۡوِيَنَّهُمۡ اَجۡمَعِيۡنَ ﴿۳۹﴾ اِلَّا عِبَادَكَ
مِنۡهُمُ الۡمُخۡلَصِيۡنَ ﴿۴۰﴾ قَالَ هٰذَا صِرَاطٌ عَلَىَّ مُسۡتَقِيۡمٌ ﴿۴۱﴾

إِنَّ عِبَادِي لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطَانٌ إِلَّا مَنِ اتَّبَعَكَ مِنَ الْغَاوِينَ ﴿٤٢﴾ وَإِنَّ جَهَنَّمَ لَمَوْعِدُهُمْ أَجْمَعِينَ ﴿٤٣﴾ لَهَا سَبْعَةُ أَبْوَابٍ لِكُلِّ بَابٍ مِنْهُمْ جُزْءٌ مَقْسُومٌ ﴿٤٤﴾

నిస్సందేహంగా, నా సత్యదాసులపై నీ అధికారం సాగదు. నీ అధికారం కేవలం నిన్ను అనుసరించే భ్రష్టులపై మాత్రమే సాగుతుంది (43) నరకమే వారందరికొరకు వాగ్దానం చెయ్యబడిన నివాస స్థలం. (44) దానికి ఏడు ద్వారాలు వున్నాయి. ఒక్కొక్క ద్వారం వారిలోని ఒక్కొక్క ప్రత్యేక వర్గానికి కేటాయించబడింది.

**2-44 వాక్యాల వాఖ్యానం :**

2,3 వాక్యాలో అల్లాహ్ (త) అవిశ్వాసుల పరిస్థితులను గూర్చి వివరించాడు. ఒక సమయం వస్తుందని అప్పుడు అవిశ్వాసులు తమ అవిశ్వాసం, విగ్రహారాధన పట్ల నిరాశచెందుతారని, అప్పుడు వారు భూలోకంలో ముస్లిములుగా వుంటే ఎంతో బాగుండేదని ఆశిస్తారని, ప్రతి అవిశ్వాసి మరణ సమయంలో ముస్లిమయినయి వుంటే ఎంతో బాగుండేదని విచారిస్తాడు లేదా తీర్పు దినం నాడు ఈ విధంగా విచారిస్తాడు సులేఅన్ ఆమ్‌లో ఇలా ఆదేశించడం జరిగింది (6-27) నరకం గట్టుపై వారిని నిలబెట్టే దృశ్యాన్ని నీవు గనుక చూడగలిగితే ఎంత బాగుంటుంది అప్పుడు వారు ఇలా అంటారు. ''అయ్యో! మేము మళ్ళీ భూలోకానికి తిరిగి పంపబడే మా ప్రభువు సూచనలు అసత్యాలని తిరస్కరిచకుండా ఉండే విశ్వాసుల్లా మేము వుంటే ఎంత బాగుండేది. ఈ వాక్యం ఎల్లప్పుడూ నరకంలో ఉండేవారి గురించి ఉంది. ముస్లింలను నరకం నుండి తీసివేయబడుతున్నప్పుడు ఈవిధంగా ఆశించడం జరుగుతుంది. అవిశ్వాసులు, ముస్లిములు నరకంలో వేయబడినప్పుడు అవిశ్వాసులు ముస్లింలను ''మీకు మీ ప్రార్థన ఎంటువంటి లాభం చేకూర్చలేదని ఎగతాళి చేయడం జరుగుతుంది. అప్పుడు అల్లాహ్ తన కారుణ్యంవల్ల ముస్లిములను నరకంనుండి తీసివేస్తాడు. అవిశ్వాసులు అది చూసి ఈర్ష్యకు గురయి తమను రక్షించాలని కోరుతారు. తాము ముస్లిములమయి వుంటే ఎంతో బాగుండేదని విచారిస్తారు. (ఇబ్నెజరీర్).

3- మూడవ వాక్యంలోని విశ్వాసులను కఠినంగానే హెచ్చరించబడింది. సూరే ఇబ్రాహీమ్ (14-30) లో ఇలా వుంది. వారితో ఇలా అను : సరే సుఖాలను అనుభవించండి చివరకు మీరు మరలిపోయేది నరకానికే. ముర్సలాత్‌లో ఇలా వుంది ''తినండి త్రాగండి కొంత లాభాన్నీ పొందండి.. నిస్సందేహంగా మీరు నేరస్తులే. ఇంకా ఇలా ఆదేశించబడింది. వీరు తమ మనోకాంక్షల్లో చిక్కుకొని వారికి పశ్చాత్తాపం చెందే, విధేయత చూపే భాగ్యమే కలుగదు. త్వరలో వారు తమ చెడు ఫలితాన్నీ చూసుకుంటారు. (అల్‌ఫజ్‌లుల్ కబీర్, తప్సీర్ ఇబ్నె కసీర్) 44-అంటే నరకానికి ఏడు ద్వారాలు వుంటాయి వాటిలో ప్రతి ద్వారానికీ కొందరు ప్రత్యేకించబడి వున్నారు. అల్లాహ్ (త) ముస్లింలను నరకంనుండి కాపాడుగాక ఆమీన్. ప్రతి నరకవాసి తన ఆచరణల ప్రకారం ఒక ప్రత్యేక ద్వారం గుండా ప్రవేశిస్తాడు. తన వరాన్ని చేరుకుంటాడు. ప్రవక్త (స) నరకానికి ఏడు ద్వారాలు వున్నాయని వాటిలోని ఒక ద్వారం గుండా నా ఉమ్మత్‌కి వ్యతిరేకంగా కరవాలాన్ని ఎత్తినవారు ప్రవేశిస్తారని ప్రవచించారు. (తిర్‌మిజి)

**45-99 వాక్యాల అనువాదం :**

45) నిస్సందేహంగా దైవభీతి పరులు తోటలలో, చెలమల మధ్య వుంటారు. 46) వీరితో ఇలా అనబడుతుంది. ''వాటిలోకి ప్రవేశించండి, శాంతితోనూ, నిర్భయంగానూ'', 47) వారి హృదయాలలో ఇంకా మిగిలివున్న కాపట్యాన్నీ మేము తొలగిస్తాము. వారు పరస్పరం సోదరులై ఎదురెదురుగా పీఠాలపై కూర్చుంటారు. 48) అక్కడ వారు ఎట్టి శ్రమకూ గురి కారు. అక్కడినుండి వారు బహిష్కారానికీ గురికారు. 49) ఓ ప్రవక్తా ! నేను చాలా క్షమించేవాణ్ణి అనీ, కరుణించేవాడ్ని అనీ, నా దాసులకు చెప్పు. 50) దీనితోపాటు నా శిక్ష చాలా బాధాకరమైన శిక్ష. 51) వారికి ఇబ్రాహీము అతిథుల గాథను గురించి వినిపించు. 52) వారు అతనివద్దకు వచ్చి ''మీకు శాంతి కలుగుగాక!'' అని అన్నప్పుడు, అతను ఇలా అన్నాడు. ''మేము మిమ్మల్ని చూచి భయపడుతున్నాము''. 53) వారు ఇలా సమాధానం పలికారు ''భయపడకండి, మేము మీకు మహా వివేకవంతుడైన కుమారుడు కలుగుతాడనే శుభవార్తను మీకు అందచేస్తున్నాము''. 54) ఇబ్రాహీము ఇలా అన్నాడు.'' ఏమిటీ! ఈ ముసలితనంలో మీరు నాకు సంతాన శుభవార్తను అందచేస్తున్నారో? 55) వారు ఇలా సమాధానమిచ్చారు. ''మేము మీకు సత్యమైన శుభవార్తనే అందజేశాము. మీరెంతమాత్రం నిరాశ చెందకండి''. 56) ఇబ్రాహీము ఇలా అన్నాడు : తమ ప్రభువు కారుణ్యం పట్ల మార్గం తప్పిన వారు మాత్రమే నిరాశ చెందుతారు. 57) ఇబ్రాహీము ఇలా అన్నాడు ''అల్లాహ్ దూతలారా! ఏ కార్యం నిమిత్తం తమరు వేంచేశారు? 58) వారు ఇలా అన్నారు. ''మేము ఒక నేరస్తుల జాతివైపునకు పంపబడ్డాము. 59) కేవలం లూత్, అతని అనచరులు తప్ప మేము వారందరినీ రక్షిస్తాము. 60) అతని భార్యను తప్ప ఎందుకంటే వెనుక వుండిపోయే వారిలో ఆమె చేరిపోతుందని మేము నిర్ణయించాము''. 61) తరువాత ఆ దైవదూతలు లూత్ వారి వద్దకు వచ్చినపుడు, 62) అతను ''మీరు క్రొత్త వారుగా కనిపిస్తున్నారు.'' అని అన్నాడు. 63) వారు ఇలా అన్నారు. ''కాదు ఈ ప్రజలు దేనిగురించైతే శంకిస్తున్నారో దాన్నే మేము తీసుకువచ్చాము. 64) మేము నీతో సత్యాన్నే పలుకుతున్నాము. 65) వెంటనే నీవు కొంచెం రాత్రి

إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَعُيُونٍ ﴿٤٥﴾
ادْخُلُوهَا بِسَلَامٍ آمِنِينَ ﴿٤٦﴾ وَنَزَعْنَا مَا فِي صُدُورِهِمْ
مِّنْ غِلٍّ إِخْوَانًا عَلَىٰ سُرُرٍ مُّتَقَابِلِينَ ﴿٤٧﴾ لَا يَمَسُّهُمْ
فِيهَا نَصَبٌ وَمَا هُم مِّنْهَا بِمُخْرَجِينَ ﴿٤٨﴾ نَبِّئْ عِبَادِي
أَنِّي أَنَا الْغَفُورُ الرَّحِيمُ ﴿٤٩﴾ وَأَنَّ عَذَابِي هُوَ الْعَذَابُ
الْأَلِيمُ ﴿٥٠﴾ وَنَبِّئْهُمْ عَن ضَيْفِ إِبْرَاهِيمَ ﴿٥١﴾ إِذْ دَخَلُوا
عَلَيْهِ فَقَالُوا سَلَامًا قَالَ إِنَّا مِنكُمْ وَجِلُونَ ﴿٥٢﴾ قَالُوا
لَا تَوْجَلْ إِنَّا نُبَشِّرُكَ بِغُلَامٍ عَلِيمٍ ﴿٥٣﴾ قَالَ أَبَشَّرْتُمُونِي
عَلَىٰ أَن مَّسَّنِيَ الْكِبَرُ فَبِمَ تُبَشِّرُونَ ﴿٥٤﴾ قَالُوا
بَشَّرْنَاكَ بِالْحَقِّ فَلَا تَكُن مِّنَ الْقَانِطِينَ ﴿٥٥﴾ قَالَ وَمَن
يَقْنَطُ مِن رَّحْمَةِ رَبِّهِ إِلَّا الضَّالُّونَ ﴿٥٦﴾ قَالَ فَمَا
خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿٥٧﴾ قَالُوا إِنَّا أُرْسِلْنَا
إِلَىٰ قَوْمٍ مُّجْرِمِينَ ﴿٥٨﴾ إِلَّا آلَ لُوطٍ إِنَّا لَمُنَجُّوهُمْ
أَجْمَعِينَ ﴿٥٩﴾ إِلَّا امْرَأَتَهُ قَدَّرْنَا إِنَّهَا لَمِنَ الْغَابِرِينَ ﴿٦٠﴾
فَلَمَّا جَاءَ آلَ لُوطٍ الْمُرْسَلُونَ ﴿٦١﴾ قَالَ إِنَّكُمْ قَوْمٌ
مُّنكَرُونَ ﴿٦٢﴾ قَالُوا بَلْ جِئْنَاكَ بِمَا كَانُوا فِيهِ
يَمْتَرُونَ ﴿٦٣﴾ وَأَتَيْنَاكَ بِالْحَقِّ وَإِنَّا لَصَادِقُونَ ﴿٦٤﴾
فَأَسْرِ بِأَهْلِكَ بِقِطْعٍ مِّنَ اللَّيْلِ وَاتَّبِعْ أَدْبَارَهُمْ وَلَا
يَلْتَفِتْ مِنكُمْ أَحَدٌ وَامْضُوا حَيْثُ تُؤْمَرُونَ ﴿٦٥﴾
وَقَضَيْنَا إِلَيْهِ ذَٰلِكَ الْأَمْرَ أَنَّ دَابِرَ هَٰؤُلَاءِ

వుండగానే నీ ఇంటివారిని తీసుకొని బయలుదేరు. స్వయంగా నువ్వు వారి వెనుక నడువు. మీలో ఎవరూ వెనక్కి తిరిగి చూడకూడదు. మిమ్మల్ని ఆజ్ఞాపించే వైపునకే మీరు నేరుగా పొండి. 66) ఉదయం అవుతూ వుండగానే వారు సమూలంగా నాశనం చెయ్యబడతారని మేము అతనికి మా నిర్ణయాన్ని తెలియచేసాము. 67) ఇంతలోనే నగరవాసులు సంతోషిస్తూ లూత్ ఇంటిమీదకి వచ్చారు. 68) లూత్ ఇలా అన్నాడు. ''సోదరులారా! వీరు నా అతిధులు. నన్ను అవమానంపాలు చెయ్యకండి. 69) అల్లాహ్‌కు భయపడం డి. నన్ను అవమాన పరచకండి'' 70) వారు ఇలా అన్నారు ''ప్రపంచాన్ని వెనకేసుకు రావద్దని మేము నిన్ను ఎన్నోసార్లు వారించలేదా ? 71) లూత్ ఇలా అన్నాడు 72) ప్రవక్తా! నీ ప్రాణం సాక్షిగా! ప్రస్తుతం వారు తమ మత్తులో విర్రవీగుతున్నారు 73) చివరకు తెల్లవారుతూనే ఒక భయంకరమైన ప్రేలుడు వారిపైకి వచ్చిపడింది. 74)మేము ఆ నగరాన్ని తలక్రిందులుగా చేసి వేశాము వారిపై కాల్చిన మట్టి రాళ్ళ వర్షాన్ని కురిపించాము. 75) ఈ సంఘటనలో వివేకవంతులకు గొప్ప సూచనలు ఉన్నాయి. (76) ఈ ప్రాంతం రహదారిపైనే వున్నది. (77) ఇందులో విశ్వాసులకు గుణపాఠం నేర్పే విషయాలు ఉన్నాయి (78) అయికహ్ జాతివారు దుర్మార్గులుగానే వుండేవారు. (79) కనుక మేము వారికి కూడా ప్రతీకారం చేసాము. ఈ రెండు జాతుల పట్టణాలూ రహదారిపైనే వున్నాయి. (80) హిజ్ర్ వాసులు కూడా ప్రవక్తలను తిరస్కరించారు. (81)మేము మా సూచనలను వారికి ఇచ్చాము. కాని వారు వాటన్నింటినీ తిరస్కరిస్తూనే వున్నారు. (82) వారు కొండలను తొలిచి గృహాలను నిర్మిస్తూ నిశ్చింతగా వుండేవారు (83) తుదకు ఉదయం వేళ ఒక తీవ్రమైన ప్రేలుడు వారిపై వచ్చి పడింది. (84) వారి సంపాదన వారికి ఏమాత్రం పనికి రాకుండా పోయింది. (85) మేము భూమినీ, ఆకాశాలనూ, వాటిలో వున్న సమస్తాన్నీ సత్యం ఆధారంగా తప్ప సృష్టించలేదు. తీర్పు ఘడియ నిస్సందేహంగా రానున్నది. కనుక ప్రవక్తా! విశాల హృదయంతో మన్నించు. (86) నిశ్చయంగా నీ ప్రభువు అందర్నీ సృష్టించినవాడు అన్నీ తెలిసినవాడూను. (87) మేము నీకు ఎల్లప్పుడూ పఠించబడే ఏడు వాక్యాలను, మహత్తరమైన ఖుర్ ఆన్‌ను ప్రసాదించాము. (88) వారిలోని విభిన్న వర్గాలవారికి మేము ఇచ్చిన ఐహిక సంపదవైపు నీవు కన్నెత్తికూడా చూడకు. వారిపట్ల

مَقْطُوْعٌ مُّصْبِحِيْنَ ۞ وَجَآءَ اَهْلُ الْمَدِيْنَةِ
يَسْتَبْشِرُوْنَ ۞ قَالَ اِنَّ هٰٓؤُلَآءِ ضَيْفِيْ فَلَا تَفْضَحُوْنِ ۞
وَاتَّقُوا اللّٰهَ وَلَا تُخْزُوْنِ ۞ قَالُوْٓا اَوَلَمْ نَنْهَكَ
عَنِ الْعٰلَمِيْنَ ۞ قَالَ هٰٓؤُلَآءِ بَنٰتِيْٓ اِنْ كُنْتُمْ
فٰعِلِيْنَ ۞ لَعَمْرُكَ اِنَّهُمْ لَفِيْ سَكْرَتِهِمْ يَعْمَهُوْنَ ۞
فَاَخَذَتْهُمُ الصَّيْحَةُ مُشْرِقِيْنَ ۞ فَجَعَلْنَا عَالِيَهَا
سَافِلَهَا وَاَمْطَرْنَا عَلَيْهِمْ حِجَارَةً مِّنْ سِجِّيْلٍ ۞
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّلْمُتَوَسِّمِيْنَ ۞ وَاِنَّهَا
لَبِسَبِيْلٍ مُّقِيْمٍ ۞ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّلْمُؤْمِنِيْنَ ۞
وَاِنْ كَانَ اَصْحٰبُ الْاَيْكَةِ لَظٰلِمِيْنَ ۞ فَانْتَقَمْنَا
مِنْهُمْ ۘ وَاِنَّهُمَا لَبِاِمَامٍ مُّبِيْنٍ ۞ وَلَقَدْ كَذَّبَ
اَصْحٰبُ الْحِجْرِ الْمُرْسَلِيْنَ ۞ وَاٰتَيْنٰهُمْ اٰيٰتِنَا
فَكَانُوْا عَنْهَا مُعْرِضِيْنَ ۞ وَكَانُوْا يَنْحِتُوْنَ
مِنَ الْجِبَالِ بُيُوْتًا اٰمِنِيْنَ ۞ فَاَخَذَتْهُمُ الصَّيْحَةُ
مُصْبِحِيْنَ ۞ فَمَآ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۞
وَمَا خَلَقْنَا السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَآ اِلَّا
بِالْحَقِّ ۗ وَاِنَّ السَّاعَةَ لَاٰتِيَةٌ فَاصْفَحِ الصَّفْحَ
الْجَمِيْلَ ۞ اِنَّ رَبَّكَ هُوَ الْخَلّٰقُ الْعَلِيْمُ ۞ وَلَقَدْ
اٰتَيْنٰكَ سَبْعًا مِّنَ الْمَثَانِيْ وَالْقُرْاٰنَ الْعَظِيْمَ ۞
لَا تَمُدَّنَّ عَيْنَيْكَ اِلٰى مَا مَتَّعْنَا بِهٖٓ اَزْوَاجًا مِّنْهُمْ
وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَاخْفِضْ جَنَاحَكَ لِلْمُؤْمِنِيْنَ ۞

బాధపడకు. విశ్వాసులపట్ల విశాలహృదయంతో వ్యవహరించు. (89) ఇంకా ''నేను స్పష్టంగా హెచ్చరించే వాణ్ణి మాత్రమే'' అని పలుకు. (90) ఇది విభేద కారకుల వైపునకు మేము పంపిన హెచ్చరిక వంటిదే. (91) వారు ఖుర్‌ఆన్‌ను తుత్తునియలుగా చేసివేశారు. (92) కనుక నీ ప్రభువు సాక్షిగా మేము తప్పకుండా వారందరినీ ప్రశ్నిస్తాము. (93) వారు చేస్తున్నవాటి గురించి (94) కనుక ఓ ప్రవక్తా! నీకు ఆజ్ఞాపించబడుతున్న విషయాన్ని బహిరంగంగా ఎలుగెత్తి చాటు. షిర్కు చేసే వారిని ఏమాత్రం లెక్క చెయ్యకు. (95) నిన్ను ఎగతాళి చేసేవారికి నీ తరుపున బుద్ధి చెప్పడానికి మేము చాలు. (96) వారు అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా దేవుళ్ళుగా కల్పించుకుంటున్నారు. సరే త్వరలోనే వారు తెలుసుకుంటారు. (97) వారు నీగురించి కల్పిస్తున్న అపోహల వల్ల నీ మనస్సుకు చాలాకష్టం కలుగుతోందని మాకు తెలుసు. (98) నీ ప్రభువు స్తోత్రం చేస్తూ ఆయన పవిత్ర నామాన్ని స్మరించు. ఆయన సన్నిధానంలో సాష్టాంగపడు. (99) స్పష్టమైన విషయం వచ్చే వరకు నీ ప్రభువును ఆరాధిస్తూ వుండు.

وَقُلْ إِنِّيٓ أَنَا ٱلنَّذِيرُ ٱلْمُبِينُ ۝٨٩ كَمَآ أَنزَلْنَا
عَلَى ٱلْمُقْتَسِمِينَ ۝٩٠ ٱلَّذِينَ جَعَلُوا۟ ٱلْقُرْءَانَ عِضِينَ ۝٩١
فَوَرَبِّكَ لَنَسْـَٔلَنَّهُمْ أَجْمَعِينَ ۝٩٢ عَمَّا كَانُوا۟
يَعْمَلُونَ ۝٩٣ فَٱصْدَعْ بِمَا تُؤْمَرُ وَأَعْرِضْ عَنِ
ٱلْمُشْرِكِينَ ۝٩٤ إِنَّا كَفَيْنَٰكَ ٱلْمُسْتَهْزِءِينَ ۝٩٥
ٱلَّذِينَ يَجْعَلُونَ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَ ۚ فَسَوْفَ يَعْلَمُونَ ۝٩٦
وَلَقَدْ نَعْلَمُ أَنَّكَ يَضِيقُ صَدْرُكَ بِمَا يَقُولُونَ ۝٩٧
فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَكُن مِّنَ ٱلسَّٰجِدِينَ ۝٩٨ وَٱعْبُدْ
رَبَّكَ حَتَّىٰ يَأْتِيَكَ ٱلْيَقِينُ ۝٩٩

---

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో సత్యప్రియులకు వరప్రసాదాలతో నిండి వున్న స్వర్గం వుందని, అసత్యప్రియులకు నరకంలో వ్యధాభరితమైన శిక్షవుందని పేర్కొనబడింది. ఆ తరువాత లూత్, షుఐబ్, సాలిహ్ ప్రవక్తలను గురించి ప్రస్తావించబడింది. ప్రవక్త (స) ని ఓదార్చుతూ సత్యస్థాపన కొరకు జరిగే పోరాటంలో వెనుకటి ప్రవక్తలు కూడా అసత్య వాదులతో పోరాడారని, దానివల్ల కలిగే కష్టాలపట్ల, దుఃఖాలపట్ల సహనం ప్రదర్శించారని చివరికి దైవ సహాయం వచ్చిందని హితబోధ చేయబడింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఓ ముహమ్మద్(స) ! మేము మీకు మహత్తరమైన ఖుర్ ఆన్ గ్రంధాన్నీ ప్రసాదించామనీ, ఈ గ్రంథం మీకు, విశ్వాసులకు ఉభయలోకాల్లో సాఫల్యం ప్రసాదిస్తుందని పేర్కొనబడింది.

45-99 వాక్యాల వ్యాఖ్యానం :

45-49- నరకం, నరకవాసుల తరువాత స్వర్గం, స్వర్గవాసుల గురించి ప్రస్తావించబడింది. విశ్వాసులు అంటే విగ్రహారాధనకు దూరంగా వుండే ఏకదైవారాధకులు కొందరు పాపాలకు దూరంగా ఉండే విశ్వాసులు అని అభిప్రాయ పడుతున్నారు. జన్నాత్ అంటే తోటలని, ఉయూన్ అంటే కాలువలు అని అర్థం.

శాంతి అంటే కష్టాలన్నింటికీ దూరంగా, భద్రత అంటే భయాందోళనలకు దూరంగా అని అర్థం. ముస్లిములు పరస్పరం దీవించుకుంటారు లేదా స్వర్గ వాసులను దీవిస్తారు. లేదా అల్లాహ్ తరుపున శాంతి,

భద్రతలగురించి ప్రకటింబడుతుంది. ప్రపంచంలో పరస్పరం ఈర్ష్య, ద్వేషం, శత్రుత్వం, మొదలైన భావాలు వుంటే వాటిని వారి హృదయాలనుండి తీసివేయడం జరుగుతుంది. ఎటువంటి కల్మషం లేకుండా వారి మనసులు శుభ్రపరచబడతాయి.

ఆ తరువాత అక్కడ వారికి ఎటువంటి కష్టము రాదనీ, అక్కడనుండి కూడా బహిష్కరించబడరనీ వివరించబడింది. ప్రవక్తను ''నేను ప్రేమించేవాడిననీ, ఇంకాను శిక్షకూడా కఠినమైనదని నా దాసులకు తెలియజేయమని ఆదేశించడం జరిగింది.

51-56 వాక్యాల్లో ఇబ్రహీము (అ) కి ఒక వివేకవంతుడైన పుత్రుని శుభవార్త ఇవ్వబడింది. అప్పటికి అతను వృద్ధాప్యానికి చేరుకున్నారు. దీన్ని గురించి సురేహుద్‌లో వివరంగా ప్రస్తావించడం జరిగింది.

ఆ తరువాత వాక్యంలో అల్లాహ్ (త) లూత్ జాతిగురించి, అయికహ్ వారి గురించి, హిజ్ర్ వాసులగురించి ప్రస్తావించడం జరిగింది. వీళ్ళందరూ తమ ప్రవక్తలను తిరస్కరించారు. వారిని ఎగతాళి చేశారు. హింసలో అత్యాచారంలో హద్దులను అతిక్రమించారు. ఆ వెంటనే అల్లాహ్ వారిని కఠిన శిక్షకు గురి చేశాడు. వారినీ, వారి ప్రాంతాలను గుణపాఠం నేర్పే సాధనాలుగా చేసివేశాడు. ఆ మార్గం గుండా వెళ్ళేవారు వాటినుండి గుణపాఠం నేర్చుకోవాలని.

వారి పట్టణాలు రహదారిపైనే వుండేవి అస్‌హాబుల్ అయికహ్ అంటే షు ఐబ్ జాతి అని అర్థం. వీరు లూత్ (అ) తరువాత తరానికి చెందిన వారు.వీరి ప్రాంతం లూత్ (అ) పట్టణాలకు సమీపంగా వుండేది. దీన్ని మద్‌యన్ అనేవారు. వీరిపాపం ఏమిటంటే వీరు అల్లాహ్‌కు సాటి కల్పించే వారు దోచుకోవడం, తూనికల్లో, కొలతల్లో మోసం చేయడం వారి ప్రత్యేకత. వీరిని దైవశిక్ష ఆవరించినపుడు ఒక మేఘం వారిపైకి వచ్చింది. ఆ వెంటనే భయంకరమైన కేకతోపాటు భూకంపం వచ్చి వారిని నాశనం చేసింది.

ఇదే విధంగా అల్లాహ్ హిజ్ర్‌వాసుల సంఘటనను పేర్కొన్నాడు. ఒక అభిప్రాయం ప్రకారం ఈ పట్టణం మదీనా, తబూక్‌ల మధ్య వుండేది. వీరు తమ ప్రవక్త అయిన సాలిహ్‌ని తిరస్కరించారు. కాని అల్లాహ్ (త) ప్రవక్తలను తిరస్కరించారు. అని పేర్కొన్నాడు. ఎందుకంటే ఒక ప్రవక్తను తిరస్కరించినా ప్రవక్తలందరినీ తిరస్కరించినట్టే అవుతుంది. అల్లాహ్ (త) వారికి తన నిదర్శనాలను కూడా చూపించాడు. దైవాదేశంపై కొండనుండి ఒంటె ప్రత్యక్షమై వచ్చింది. కాని ఆ దుర్మార్గులు దాన్ని చంపివేశారు. అప్పుడు సాలిహ్ (అ) మూడురోజుల తర్వాత మీపై దైవశిక్ష అవతరిస్తుందని'' వారితో అన్నాడు. నాల్గవరోజు దైవశిక్ష వారిని ఆవరించింది.

(అహ్‌సనుల్ బయాన్)

85,86-ఖుర్ ఆన్‌లో 'అస్సాఅ' అనే పదం తీర్పు దినానికి, లేదా సత్యతిరస్కారులమధ్య తీర్పు చేసే దినానికి ఉపయోగించబడింది. ఇతర ప్రవక్తలను తిరస్కరించిన వారు ఓటమిని చవిచూసినట్లు వీరుకూడా ఓటమిని చవి చూస్తారు. ఆ తీర్పు ఎంతో దూరం లేదు. ఇలాంటి పరిస్థితిలో వారి అల్లర్ల, హింసల పట్ల చింతించే బదులు వారిపట్ల మెతకవైఖరి అవలంబిస్తూ క్షమిస్తూ ఉండు. అందరినీ సృష్టించినవాడు, అందరిగురించి తెలిసినవాడు అల్లాహ్‌యే. వారి వ్యవహారం ఆయనపైనే వదలివేయాలి.

ఒక్కోసారి మనిషి అసహాయతవల్ల, బలహీనతవల్ల ప్రతీకారం తీర్చుకోడు. క్షమించివేస్తాడు. కాని మనస్సులో ప్రతీకార జ్వాల రగులుతూ వుంటుంది. కాని ఇక్కడ అసహాయతవల్ల కాక తన ఇష్టపూర్వకంగా, సంతోషంగా క్షమించడం, వారిపట్ల అసహ్యం, ప్రతీకార జ్వాల మనసులో లేకపోవుట అని అర్థం. అందువల్లే ''తమరు విరోధుల పట్ల విశాల హృదయంతో వ్యవహరించాలని'' ఆదేశించడింది. (తర్జుమానుల్ ఖుర్ ఆన్)

87-88- ఖురైషుల హింసలపట్ల, అత్యాచారాలపట్ల సహనం పాటించమని ఉపదేశించబడింది. అల్లాహ్ మీకు అనేక అనుగ్రహాలను ప్రసాదించాడనీ, వాటిలో ఉన్నతమైన సురేఫాతిహా, ఖుర్ఆన్ గ్రంథం ఉందని పేర్కొనబడింది. నిరాశ చెందవద్దనీ, ఇవ్వబడిన బాధ్యతలో నిమగ్నమయి ఉండమని ఆదేశించబడింది. ఎందుకంటే దైవాదేశాల్లో నిమగ్నమయి ఉంటే కష్టాలు, దుఃఖాలు వాటంతటవే సమసిపోతాయి.

సురేఫాతిహా, ఖుర్ ఆన్‌ల ముందు ఇతర అనుగ్రహాలన్నీ సామాన్యమైనవే అందువల్ల ఈ అనుగ్రహాలను గురించి అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఉండండి.

ఇంకా ప్రపంచ ప్రజలకు మేము ప్రసాదించిన స్వల్పమైన అనుగ్రహాలను వాంఛించరాదని ఆ అనుగ్రహాలను వారికి ఇవ్వడానికి కేవలం వారిని పరీక్షించడానికే అని, ఈ పరీక్షలో సాఫల్యంపొందనివారు ఆ అనుగ్రహాలద్వారా శిక్షించబడతారని ఉపదేశించడం జరిగింది. ఖురైష్ అవిశ్వాసులు విశ్వసించనిచో మీరు విచారించే అవసరంలేదు. మీ వెంట వున్న పేద ముస్లిములు, బలహీన ముస్లిముల పట్ల ప్రేమతో, మంచిగా వ్యవహరించండి, వారికి దగ్గరకండి. ఇంకా ఖురైష్ నాయకుల అహంకారాన్ని , ఆర్భాటాన్నీ పట్టించుకోకండి.

97,98- ఖురైష్ అవిశ్వాసులు మీపట్ల ఎగతాళిగా ప్రవర్తించడంవల్ల మీకు చాలా బాధకలుగుతుందని ఈ విషయం అల్లాహ్‌కు తెలుసని ప్రవక్త (స) కు తెలియజేయబడింది. ఇలా జరగడం మానవ సహజగుణమే. కాని తమరు సహనం పాటించండి. దైవధ్యానంలో నిమగ్నమయి ఉండండి, నమాజ్ స్థాపించండి. వాటి ద్వారా మీ మనోవేదన పతనమే అవుతుంది. తమరు సహనం ద్వారా నమాజ్ ద్వారా సహాయం పొందండి. ఇంకా సూరే ర అద్ 28వ వాక్యంలో గుర్తుంచుకోండి అల్లాహ్ ధ్యానం వల్లనే మనసులు స్థిమితంగా ఉంటాయి. అని హితబోధ చేయబడింది. (తైసీరుర్రహ్మాన్)

## సూరే నహ్ల్ పరిచయం

సూరే నహ్ల్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 128 వాక్యాలు, 16 రుకూలు వున్నాయి ఈ సురాలో తేనె టీగ గురించి ప్రస్తావించబడింది. అందువల్లే దీనికి ఈ పేరు వచ్చింది. ధర్మాధర్మాల పోరాటం విపత్కర పరిస్థితుల్లో ఈ సురా అవతరించింది. అప్పుడు అల్లాహ్ (త) తన ప్రవక్తను ఇలా ఆదేశించాడు. ''ప్రవక్తా! నీకు ఆజ్ఞాపించబడుతు వున్న దాన్ని బహిరంగంగా ఎలుగెత్తి చాటు సాటి కల్పించేవారిని ఏమాత్రం లెక్క చేయకు. ''(15-94)

షిర్కు కేంద్రంలో ఏకత్వాన్ని గురించి ప్రకటించడం తేనె పట్టులో చేయి వేసినంత ప్రయాదకరం. తేనెటీగలు ఏవిధంగా దాడిచేస్తాయో అదేవిధంగా అవిశ్వాసులు, విగ్రహారాధకులు ప్రవక్త (స) సహాబాలపై దాడిచేశారు. ధర్మాధర్మాలమధ్య భయంకర సంఘర్షణ జరుగుతూ వుండేది. అవిశ్వాసులు బలంగా వుండేవారు. బలహీన ముస్లింలను హింసించడం ప్రారంభించారు. ప్రవక్త అనుచరులు హింసలు భరించలేక ''హబ్షా'' వైపు

వలసపోయారు. అవిశ్వాసులు విగ్రహారాధకులు విజయం తమదేనని అనుకునేవారు. ఎందుకంటే మనం అధిక సంఖ్యలో వున్నాం. బలంగా వున్నాం అని విర్రవీగేవారు. కాని అల్లాహ్(త) ఈ సురాలో ఉభయలోకాల్లో విజయం కేవలం విశ్వాసులకే వరిస్తుందని అవిశ్వాసుల విగ్రహారాధకుల ఆధిక్యత కొద్ది రోజులోనని, సత్యాసత్యాల సంఘర్షణలో విజయం సత్యందేనని విశదపరిచాడు.

30వ వాక్యంలో అల్లాహ్ (త) ఇలా ఉపదేశించారు. '' ఇటువంటి సజ్జనులకు ఈ ప్రపంచంలోనూ మేలు జరుగుతుంది. ఇక పరలోక గృహం కూడా తప్పనిసరిగా వారికి ఎంతో మేలైందిగా ఉంటుంది. (16-30)

97వ వాక్యంలోని అల్లాహ్ (త) ఇలా ఉపదేశించాడు ''పురుషుడైనా, స్త్రీ అయినా సత్కార్యాలు చేస్తే, విశ్వాసి అయి ఉంటే మేము అతనికి ప్రపంచంలో పరిశుద్ధ జీవితాన్ని ప్రసాదిస్తాము పరలోకంలో ఇటువంటి వారికి వారి ఉత్తమ కార్యాలకు అనుగుణంగా ప్రతిఫలాలను ప్రసాదిస్తాము. (16-97).

ఇంకోచోట ఇలా ఆదేశించడం జరిగింది ''వారితో ఇలా అను'' దీనిని పరిశుద్ధాత్మ ఉన్నది వున్నట్లుగా ప్రభువుతరుపునుండి క్రమక్రమంగా అవతరింపచేశాడు. విశ్వాసుల విశ్వాసాన్ని పటిష్ట పరచడానికి, జీవితానికి సంబంధించిన వ్యవహారాల్లో విధేయులకు సరైన మార్గం చూపడానికి, వారికి సాఫల్యం, సౌభాగ్యాల శుభవార్తను ఇవ్వడానికి. (16-102)

---

**1-29 వాక్యాల అనువాదం :**

అనంతంకృపాశీలుడు, అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. 1) అల్లాహ్ తీర్పు వచ్చేసింది. ఇక దాన్ని గురించి తొందరపెట్టకండి. ఆయన పరిశుద్ధుడు. వారు చేస్తూ వున్న షిర్కుకు అతీతుడు, ఉన్నతుడూను. 2) ఆయన ఈ ఆత్మను తనకు నచ్చిన తన దాసునిపై తన ఆజ్ఞతో దైవదూతల ద్వారా అవతరింపచేస్తాడు. ''హెచ్చరించండి. ''నేను తప్ప మీకు మరో ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు. కనుక మీరు నాకే భయపడండి. 3) ఆయన ఆకాశాన్నీ, భూమినీ సత్యం ఆధారంగా సృష్టించాడు. ఈ ప్రజలు కల్పించే షిర్కుకు ఆయన అతీతుడు, ఉన్నతుడూను. 4) ఆయన మనవున్ని ఒక స్వల్ప బిందువుగా సృష్టించాడు. చూస్తూ వుండగానే అతడు ఒక జగడాలమారిగా మారిపోయాడు. 5) ఆయన పశువులను సృష్టించాడు. వాటిలో మీకొరకు దుస్తులు వున్నాయి. ఆహారమూ వున్నది. ఇంకా అనేక రకాల ఉపయోగాలువున్నాయి. 6) ఉదయం మీరు వాటిని మేపడానికి తోలుకొని వెళ్ళేప్పుడు, సాయంత్రం వచ్చేటప్పుడు అవి మీకు రమణీయంగా అనిపిస్తాయి. 7) ఎంతో కష్టంతో తప్ప మీరు చేరలేని ప్రదేశాలకు సయితం అవి మీకొరకు బరువును మోసుకొని పోతాయి. యదార్థం


(١٦) سُوْرَةُ النَّحْلِ مَكِّيَّةٌ (٧٠)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَتٰۤى اَمْرُ اللّٰهِ فَلَا تَسْتَعْجِلُوْهُ ؕ سُبْحٰنَهٗ وَ تَعٰلٰى
عَمَّا يُشْرِكُوْنَ ۝ يُنَزِّلُ الْمَلٰٓئِكَةَ بِالرُّوْحِ مِنْ
اَمْرِهٖ عَلٰى مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖۤ اَنْ اَنْذِرُوْۤا
اَنَّهٗ لَاۤ اِلٰهَ اِلَّاۤ اَنَا فَاتَّقُوْنِ ۝ خَلَقَ السَّمٰوٰتِ
وَالْاَرْضَ بِالْحَقِّ ؕ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝ خَلَقَ
الْاِنْسَانَ مِنْ نُّطْفَةٍ فَاِذَا هُوَ خَصِيْمٌ مُّبِيْنٌ ۝
وَالْاَنْعَامَ خَلَقَهَا ۚ لَكُمْ فِيْهَا دِفْءٌ وَّ مَنَافِعُ
وَمِنْهَا تَاْكُلُوْنَ ۝ وَلَكُمْ فِيْهَا جَمَالٌ حِيْنَ تُرِيْحُوْنَ
وَحِيْنَ تَسْرَحُوْنَ ۝ وَتَحْمِلُ اَثْقَالَكُمْ اِلٰى بَلَدٍ
لَّمْ تَكُوْنُوْا بٰلِغِيْهِ اِلَّا بِشِقِّ الْاَنْفُسِ ؕ اِنَّ رَبَّكُمْ
لَرَءُوْفٌ رَّحِيْمٌ ۝

ఏమిటంటే, మీ ప్రభువు ఎంతో వాత్సల్యం కలవాడు, ఎంతో కరుణామయుడు. 8) ఆయన గుర్రాలనూ, కంచరగాడిదలనూ, గాడిదలనూ సృష్టించాడు. మీరు వాటిపై స్వారీ చేయడానికి, అవి మీకు శోభను చేకూర్చడానికి ఆయన ఇంకా మీకు తెలియని చాలా వస్తువులను సృష్టిస్తాడు. 9) వక్రమార్గాలు కూడా ఉన్నప్పటికీ రాజమార్గం చూపడం అల్లాహ్ బాధ్యత. ఆయన తలిచింటే మీ అందరికీ రాజమార్గం చూపి ఉండేవాడు. 10) ఆకాశం నుండి మీకోసం నీళ్ళను కురిపించేవాడు ఆయనే. ఆ నీటిని మీరు త్రాగుతారు. పశువులకు మేత మొలుస్తుంది. 11) ఆయన ఆ నీటిద్వారా పొలాలను పండిస్తాడు. జైతూను, ఖర్జూరం, ద్రాక్ష వంటి ఇంకా అనేకరకాల పండ్లను పండిస్తాడు. ఆలోచించేవారికి ఇందులో ఒక గొప్ప సూచన ఉంది. 12) ఆయన మీ మేలుకోసం రాత్రినీ, పగలునూ, సూర్యునీ, చంద్రునీ మీకు వశపరిచాడు. నక్షత్రాలను కూడా ఆయన ఆజ్ఞవల్లనే మీకు వశమైయున్నాయి. బుద్ధిమంతులకు ఇందులో అనేక సూచనలు వున్నాయి.13) ఆయన మీకోసం భూమిలో అనేక రంగురంగుల వస్తువులను సృష్టించాడు. యదార్ధంగా గుణపాఠం నేర్చుకొనే వారికి ఇందులో గొప్ప సూచన ఉంది 14) సముద్రాన్ని మీ సేవకోసం ఏర్పాటు చేసినవాడు ఆయనే.. దానినుండి మీరు తాజా మాంసాని తీసుకొని తినడానికి, దానినుండి ఆభరణాలను తీసి మీరు ధరించేందుకు సముద్రం రొమ్ము చీలుస్తూ ఓడ పయనించటాన్ని మీరు చూస్తారు. మీరు మీ ప్రభువు అనుగ్రహాన్ని అన్వేషించేందుకు ఆయనకు కృతజ్ఞత చూపాలనీ 15) ఆయన భూమిలో పర్వతాలను మేకులుగా పాతాడు. భూమి మిమ్మల్ని తీసుకొని దొర్లిపోకుండా వుండాలని ఆయన నదులను, సహజమార్గాలను నిర్మించాడు మీరు సరైన మార్గం పొందడానికి 16) ఆయన భూమిలో మార్గం చూపే సంకేతాలను పెట్టాడు. ప్రజలు నక్షత్రాల ద్వారా కూడా మార్గం తెలుసుకుంటారు. 17) సృష్టించేవాడు, అసలు ఏమీ సృష్టించనివాడు ఉభయలూ సములేనా? మీరు ఈమాత్రం అర్ధం చేసుకోలేరా? 18) ఒకవేళ మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించ దలిస్తే లెక్కించలేరు. యదార్థం ఏమిటంటే ఆయన ఎంతో మన్నించేవాడు కరుణామయుడూను 19) అల్లాహ్ మీ బాహ్యాన్ని మీ గోప్యాన్ని ఎరుగును. 20) అల్లాహ్‌ను వదలి, ప్రజలు వేడుకుంటున్న ఇతరులు ఏవస్తువుకూ సృష్టికర్తలు

وَّالْخَيْلَ وَالْبِغَالَ وَالْحَمِيْرَ
لِتَرْكَبُوْهَا وَزِيْنَةً ۗ وَيَخْلُقُ مَا لَا تَعْلَمُوْنَ ۝٨ وَعَلَى
اللّٰهِ قَصْدُ السَّبِيْلِ وَمِنْهَا جَآئِرٌ ۗ وَلَوْ شَآءَ
لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ ۝٩ هُوَ الَّذِيْٓ اَنْزَلَ مِنَ السَّمَآءِ
مَآءً لَّكُمْ مِّنْهُ شَرَابٌ وَّمِنْهُ شَجَرٌ فِيْهِ تُسِيْمُوْنَ ۝١٠
يُنْۢبِتُ لَكُمْ بِهِ الزَّرْعَ وَالزَّيْتُوْنَ وَالنَّخِيْلَ وَ
الْاَعْنَابَ وَمِنْ كُلِّ الثَّمَرٰتِ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً
لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝١١ وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ۙ وَ
الشَّمْسَ وَالْقَمَرَ ۗ وَالنُّجُوْمُ مُسَخَّرٰتٌۢ بِاَمْرِهٖ ۗ اِنَّ
فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝١٢ وَمَا ذَرَاَ لَكُمْ
فِي الْاَرْضِ مُخْتَلِفًا اَلْوَانُهٗ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً
لِّقَوْمٍ يَّذَّكَّرُوْنَ ۝١٣ وَهُوَ الَّذِيْ سَخَّرَ الْبَحْرَ
لِتَاْكُلُوْا مِنْهُ لَحْمًا طَرِيًّا وَّتَسْتَخْرِجُوْا مِنْهُ
حِلْيَةً تَلْبَسُوْنَهَا ۚ وَتَرَى الْفُلْكَ مَوَاخِرَ فِيْهِ
وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝١٤ وَاَلْقٰى
فِي الْاَرْضِ رَوَاسِيَ اَنْ تَمِيْدَ بِكُمْ وَاَنْهٰرًا وَّسُبُلًا
لَّعَلَّكُمْ تَهْتَدُوْنَ ۝١٥ وَعَلٰمٰتٍ ۗ وَبِالنَّجْمِ هُمْ
يَهْتَدُوْنَ ۝١٦ اَفَمَنْ يَّخْلُقُ كَمَنْ لَّا يَخْلُقُ ۗ اَفَلَا
تَذَكَّرُوْنَ ۝١٧ وَاِنْ تَعُدُّوْا نِعْمَةَ اللّٰهِ لَا تُحْصُوْهَا ۗ
اِنَّ اللّٰهَ لَغَفُوْرٌ رَّحِيْمٌ ۝١٨ وَاللّٰهُ يَعْلَمُ مَا تُسِرُّوْنَ
وَمَا تُعْلِنُوْنَ ۝١٩ وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ
لَا يَخْلُقُوْنَ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ۝٢٠ اَمْوَاتٌ
غَيْرُ اَحْيَآءٍ ۚ وَمَا يَشْعُرُوْنَ ۙ اَيَّانَ يُبْعَثُوْنَ ۝٢١

కారు. స్వయంగా వారే సృష్టించబడినవారు. 21) నిర్జీవులే కాని సజీవులు కారు. వారు మళ్ళీ ఎప్పుడు లేపబడుచున్నారో వారికే తెలియదు 22) మీ ఆరాధ్యుడు కేవలం ఒక్కడే. కాని పరలోకాన్ని నమ్మని వారి హృదయాల్లో తిరస్కారం తిష్ట వేసుకొని ఉంది. వారు అహంకారంగా ప్రవర్తిస్తున్నారు. 23) నిస్సందేహంగా వారి చేష్టలన్నీ అల్లాహ్‌కు తెలుసు. వారు దాస్తున్నవి బహిరంగ పరుస్తున్నవి అన్నీ కూడా, అహంకారులంటే ఆయనకు ఏమాత్రం గిట్టదు. 24) ఎవరైనా వారిని ''మీ ప్రభువు అవతరింపచేసినటువంటిది ఏమిటి? అని ప్రశ్నిస్తే ఇలా అంటారు'' అవన్నీ పాతకాలపు కట్టు కథలు'' 25) ఇలాంటి ప్రగల్భాలు పలికేవారు ప్రళయంనాడు తమ బరువును పూర్తిగా మోస్తారు. దానికితోడు వారు అజ్ఞానం వల్ల అపమార్గం పట్టించిన వారి బరువును కూడా కొంత మోస్తారు చూడండి! వారు తమ నెత్తిపైనే వేసుకున్న ఎంతో కఠినమైన బాధ్యత. 26) వారికి పూర్వం కూడా చాలామంది ఇటువంటి దుష్టపన్నాగాలనే పన్నారు. అప్పుడు అల్లాహ్ వారి పన్నాగపు కట్టడాన్ని పునాదులతో సహా పెకిలించి వేశాడు. పైనుండి దాని కప్పు వారి తలలపై పడింది. అనుమానం కూడా లేనటువంటి వైపునుండి శిక్షవారిపైకి వచ్చి పడింది. 27) తరువాత తీర్పుదినంనాడు అల్లాహ్ వారిని అవమానపరుస్తాడు. హీనపరుస్తాడు. వారితో ఇలా అంటాడు. మీరు నా భాగస్వాముల తరుపున పోట్లాడుతూ ఉండేవారు కదా! ఇప్పుడు ఆ నా భాగస్వాములు ఎక్కడ ఉన్నారో చెప్పండి. ప్రపంచంలో జ్ఞానం లభించినవారు '' ఈనాడు అవమానము, దౌర్భాగ్యము అవిశ్వాసులదే'' అని అంటారు. 28) తమ ఆత్మలు అన్యాయం చేసకుంటున్నప్పుడు దైవదూతలు ప్రాణాలు తీసే అవిశ్వాసులకు అప్పుడు వారు వెంటనే పూర్తిగా లొంగిపోయి, మేము ఏ తప్పూ చేసి ఉండలేదు'' అని అంటారు. దానికి దైవదూతలు ఇలా అంటారు '' ఎందుకు చేసి ఉండలేదు! అల్లాహ్‌కు మీరు చేసినవన్నీ బాగాతెలుసు. 29) ఇక నరకద్వారాలలో ప్రవేశించండి మీరక్కడ శాశ్వతంగా ఉంటారు. యదార్థంగా అహంకారులకు లభించే నివాసం చాలా చెడ్డది.

إِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ ۚ فَالَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ
قُلُوبُهُم مُّنكِرَةٌ وَهُم مُّسْتَكْبِرُونَ ﴿٢٢﴾ لَا جَرَمَ
أَنَّ اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ۚ إِنَّهُ لَا
يُحِبُّ الْمُسْتَكْبِرِينَ ﴿٢٣﴾ وَإِذَا قِيلَ لَهُم مَّاذَا
أَنزَلَ رَبُّكُمْ ۙ قَالُوا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٢٤﴾ لِيَحْمِلُوا
أَوْزَارَهُمْ كَامِلَةً يَوْمَ الْقِيَامَةِ ۙ وَمِنْ أَوْزَارِ
الَّذِينَ يُضِلُّونَهُم بِغَيْرِ عِلْمٍ ۗ أَلَا سَاءَ مَا يَزِرُونَ ﴿٢٥﴾
قَدْ مَكَرَ الَّذِينَ مِن قَبْلِهِمْ فَأَتَى اللَّهُ بُنْيَانَهُم
مِّنَ الْقَوَاعِدِ فَخَرَّ عَلَيْهِمُ السَّقْفُ مِن فَوْقِهِمْ وَ
أَتَاهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا يَشْعُرُونَ ﴿٢٦﴾ ثُمَّ يَوْمَ
الْقِيَامَةِ يُخْزِيهِمْ وَيَقُولُ أَيْنَ شُرَكَائِيَ الَّذِينَ
كُنتُمْ تُشَاقُّونَ فِيهِمْ ۚ قَالَ الَّذِينَ أُوتُوا الْعِلْمَ
إِنَّ الْخِزْيَ الْيَوْمَ وَالسُّوءَ عَلَى الْكَافِرِينَ ﴿٢٧﴾
الَّذِينَ تَتَوَفَّاهُمُ الْمَلَائِكَةُ ظَالِمِي أَنفُسِهِمْ ۖ
فَأَلْقَوُا السَّلَمَ مَا كُنَّا نَعْمَلُ مِن سُوءٍ ۚ بَلَىٰ
إِنَّ اللَّهَ عَلِيمٌ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٢٨﴾ فَادْخُلُوا
أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۖ فَلَبِئْسَ مَثْوَى
الْمُتَكَبِّرِينَ ﴿٢٩﴾

**1-29 వాక్యాల వ్యాఖ్యానం :**

అల్లాహ్ ఆదేశం అంటే తీర్పుదినం అని అర్థం. అంటే తీర్పుదినం సమీపంలో ఉంది కాని మీరు దాన్ని దూరంగా భావిస్తున్నారు. దాని గురించి తొందరపెట్టకండి. అంటే వారు దేని గురించి ఎగతాళి చేసేవారో అదైనా

కావచ్చు. మీరు సాటి కల్పిస్తున్న వాటికి అతీతుడు, ఉన్నతుడూను. (అహ్సనుల్‌బయాన్)

ప్రవక్త (స) విగ్రహారాధకులను తీర్పుదినం అతి సమీపంలోనే ఉందని, దానిగురించి తొందరపడవలదని హెచ్చరించారు. అప్పుడు అల్లాహ్ దైవవాణి ప్రవక్త(స) పై అవతరిస్తుందనే విషయాన్ని అసత్యంగా భావించారు. ఈ వాక్యంలో ఈ అనుమానాలను గురించే విడమర్చి బోధించడం జరిగింది. అల్లాహ్(త) తన దైవ దూతల ద్వారా తన దాసుల్లో ఎవర్ని కోరితే వారివద్దకు దైవవాణి అవతరింప జేస్తాడు. దానిద్వారా వారు మానవులను హెచ్చరించాలనీ, ఆయన తప్ప వేరే ఆరాధ్యులు లేరనీ బోధించాలనీ, ఆయనకే భయపడాలని, ఇక్కడ రూహ్ అంటే దైవవాణి అని అర్థం. ఎందుకంటే అల్లాహ్(త) దైవవాణి ద్వారామృత హృదయాలను జీవితం ప్రసాదిస్తాడు.

3-8 వరకు అల్లాహ్(త) భూమ్యాకాశాల గురించి, మానవుల, జంతువుల గురించి ఇంకా ఇతర సృష్టితాల గురించి ప్రస్తావించాడు. వీటిద్వారా ఏకత్వాన్ని బలపర్చాడు. వీటన్నిటినీ సృష్టించినవాడు ఒకడైనపుడు ఇతరులు అతనికి ఎలా సాటి కాగలరు? అందువల్ల ఆరాధన ఆయనకే అంకితం కావాలి విశ్వంలోని ప్రతి వస్తువు తన సృష్టికర్తను గుర్తిస్తుంది. కాని మానవుడు తన సృష్టికర్తనే తిరస్కరిస్తున్నాడు. ఆయన ప్రవక్తలను తిరస్కరిస్తున్నాడు. అతన్ని సృష్టించింది కేవలం ఆయన్నే ఆరాధించాలని, విధేయత చూపాలని ఆజ్ఞాపాలన చేయాలని.

అల్లాహ్(త) మానవులు లాభం పొందాలని పశువులను సృష్టించాడు. మానవుడు జంతువుల వల్ల అనేక లాభాలు పొందుతున్నాడు. మానవుడు జంతువులను అనేక రకాలుగా ఉపయోగిస్తున్నాడు. వాటిని ఉన్ని దుస్తులుగా అనుభవిస్తున్నాడు. వాటి పాలు త్రాగుతున్నాడు. వాటిపై ప్రయాణం చేస్తున్నాడు. వాటి మాంసం తింటున్నాడు. తన సంపదగా వాటిని చూసి సంతోషిస్తున్నాడు. సరుకుల రవాణాకు వాటిని ఉపయోగిస్తున్నాడు. వాటి అందచందాలను అనుభవిస్తున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

9-అల్లాహ్(త) ప్రస్తావించిన అనుగ్రహాలన్నింటిలో ఉన్నతమైంది రుజుమార్గం. ఎందుకంటే ఇది ఉభయలోకాలకు సబంధించినది. రుజుమార్గాన్నే అవలంబించాలి. వక్రమార్గాలు అవలంబిస్తే పతనం తప్పదు. ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖన ప్రకారం వివిధ అభిప్రాయాలు, ఆలోచనలు, మనోవాంఛలు ఉంటియి. ఉదా: యూదు మతం, క్రైస్తవ మతం, నాస్తికత్వం, ఇస్లాం మతము తప్ప ఇతర మార్గాలన్నీ వక్రమైనవి. రుజుమార్గం, వక్రమార్గం అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. అతను కోరి ఉండి ఉంటే అందరికీ రుజుమార్గం ప్రసాదించేవాడే.

(యూనుస్ 10-99) (హూద్ 118, 119-11).

10-అల్లాహ్(త) వర్షం గురించి ప్రస్తావించడం జరిగింది. ఈ వర్షం ద్వారానే ప్రజలు ఆహారం పొందుతారు. వర్షం నీరు తీయగా పరిశుద్ధంగా వుంటుంది. ఈనీరు త్రాగేందుకు, పంటలు పండించేందుకు, జైతూన్, ఖర్జూరం, ద్రాక్ష మొదలైన ఫలాలు పండించేందుకు పనికి వస్తుంది. ఆలోచించేవారికి ఇందులో ఎన్నో సూచనలు వున్నాయి. అల్లాహ్ తప్ప ఆరాధనకు ఇతరులెవ్వరూ అర్హులు కాదనడానికి ఇదొక గొప్ప సూచన.

12,13 తన నిదర్శనాలను పేర్కొనడం జరిగింది వాటిలో కూడా బుద్ధి, జ్ఞానం గల వారికి ఇందులో ఎన్నో సూచనలు వున్నాయి.

14-18 సముద్రాలు, పర్వతాలు మొదలైన అనుగ్రహాల గురించి ప్రస్తావించడం జరిగింది. మా కారుణ్యం ద్వారా సముద్రాలను మీ వశం చేశాము. మీరు కోరిన విధంగా వాటిని ఉపయోగించుకుంటున్నారు. దానిపై ప్రయాణం చేస్తున్నారు. చేపలను ఇతర ప్రాణులను వేటాడుతున్నారు. దానినుండి ఆభరణాలను తీసి ఉపయోగిస్తున్నారు. ఇలా సముద్రాల వల్ల అనేక లాభాలు ఉన్నాయి. ఈ అనుగ్రహాలన్నీ మీరు కృతజ్ఞులై వుండాలనే. (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

ఆ తరువాత వాక్యంలో అల్లాహ్ కానుకలను, అనుగ్రహాలను లెక్కింపగోరితే లెక్కింపలేరని తెలుపడం జరిగింది. కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించడం జరిగింది. వీటిని మానవులు ఎల్లప్పుడు చూస్తూ ఉంటారు. ఇంతవరకు మానవుడు కనుక్కోని అనేక విషయాలు వున్నాయి. మానవులు, జిన్నులు కలసి కూడా దైవ వరప్రసాదాలను లెక్కింపగోరితే లెక్కించలేరు. ఒక్క మానవశరీరంలోనే లెక్కలేనన్ని అనుగ్రహాలు వున్నాయి. (తైసీరుల్ ఖుర్ ఆన్)

20లో దాని తరువాతి వాక్యాల్లో సాక్ష్యాధారాలను పేర్కొనడం జరిగింది. ఈ విశ్వాన్నీ ఇందులో వున్న సృష్టితాలను సృష్టించిన ఆ సృష్టికర్తకు ఏమీ సృష్టించలేని వారు ఎలా సమానులు కాగలరు? సృష్టించేవాడు, సృష్టించలేనివాడు ఇద్దరూ సమానులు కాగలరా? మరి సమానం కాలేనివారు ఆరాధనకు అర్హులెలా అవుతారు? సృష్టికర్త మాత్రమే ఆరాధనకు అర్హుడు. (తర్‌జుమానుల్ ఖుర్ ఆన్)

28-29 అవిశ్వాసులను గురించి అల్లాహ్(త) ప్రస్తావిస్తూ తీర్పుదినంనాడు అవిశ్వాసులు కఠినశిక్షకు గురవుతారనీ, వారి శిక్ష చావుతోనే ప్రారంభమవుతుందనీ, దైవదూతలు వారి ప్రాణాలు తీయడంతోనే వారి శిక్ష ప్రారంభం అవుతుందని, అవిశ్వాసులు తమను తామే శిక్షకు గురిచేసుకుంటున్నారనీ, మనస్సు మాత్రం ఏకత్వాన్నే సమర్థిస్తుందనీ, తెలుపడం జరిగింది. మరణ సమయంలో దైవదూతలను చూడగానే వారి తిరస్కారం, అహంకారం, ధిక్కారం అన్నీ పటాపంచలై పోతాయి వాటన్నిటినీ వీడి విధేయత పాటిస్తారు. భయం వారిని ఆవరిస్తుంది. చేసిన దుష్కార్యాలను వ్యతిరేకించడం జరుగుతుంది. అప్పుడు దైవదూతలు వారితో మీరు అసత్యం పలుకుతున్నారనీ, మీరు చేసినదంతా అల్లాహ్‌కు తెలుసునని. అంటే అవిశ్వాసులకు, విగ్రహారాధకులకు మరణ సమయంలోనే తీర్పుదినంనాడు వారిని నరకంలో పడవేయడం జరుగుతుందని, అందులో ఎల్లప్పుడు ఉండవలసి వస్తుందని ఇదంతా ''అలమెబర్‌జఖ్''లో జరుగుతుంది. దీన్నే సమాధిగా చిత్రించడం జరిగింది.

(దావతుల్ ఖుర్ ఆన్)

**30-50 వాక్యాల అనువాదం :**

(30) మరోవైపు దైవభీతి కలవారిని, మీ ప్రభువు తరువునుండి అవతరించినటువంటిది ఏమిటి? అని ప్రశ్నించినపుడు వారు ''అత్యుత్తమమయినది అవతరించబడింది'' అని సమాధానం చెబుతారు. ఇటువంటి సజ్జనులకు ఈ ప్రపంచంలోనూ మేలు జరుగుతుంది. పరలోక గృహంకూడా తప్పకుండా వారికి ఎంతో మేలైనదిగా ఉంటుంది. ఎంతో గొప్పది దైవభక్తుల గృహం. 31) శాశ్వతనివాసం అయిన ఉద్యానవనాలు వాటిలో వారు ప్రవేశిస్తారు. క్రింద కాలువలు ప్రవహిస్తూ వుంటాయి. అక్కడ వారు కోరింది లభిస్తుంది. భయభక్తులు కలవారికి

وَقِيلَ لِلَّذِينَ اتَّقَوْا مَاذَآ أَنزَلَ
رَبُّكُمْ ۚ قَالُوا خَيْرًا ۗ لِّلَّذِينَ أَحْسَنُوا فِي هَٰذِهِ الدُّنْيَا
حَسَنَةٌ ۚ وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ ۚ وَلَنِعْمَ دَارُ
الْمُتَّقِينَ ﴿٣٠﴾ جَنَّاتُ عَدْنٍ يَدْخُلُونَهَا تَجْرِي مِن
تَحْتِهَا الْأَنْهَارُ ۖ لَهُمْ فِيهَا مَا يَشَاءُونَ ۚ كَذَٰلِكَ
يَجْزِي اللَّهُ الْمُتَّقِينَ ﴿٣١﴾

అల్లాహ్ ఈ విధమైన ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. 32) వారు పరిశుద్ధ స్థితిలో ఉన్నప్పుడు దైవదూతలు వారి ప్రాణాలు తీస్తూ ''మీకు శాంతి కలుగుగాక! మీ కర్మలకు ప్రతిఫలంగా స్వర్గంలో ప్రవేశించండి'' అని అంటారు. 33) ప్రవక్తా! వారు దీనికా నిరీక్షిస్తున్నారు. దైవదూతలు రావడమో లేదా నీ ప్రభువు తీర్పు జారీ కావడమో తప్ప? వారికి పూర్వం ఇదేవిధంగా చాలామంది ప్రవర్తించారు. వారివల్ల అల్లాహ్ అన్యాయంగా ప్రవర్తించలేదు. వారు తమకు తామే అన్యాయం చేసుకున్నారు. 34) వారు చేసిన దుష్కార్యాల దుష్ఫలితాలు చివరకు వారినే పట్టుకున్నాయి. వారు ఎగతాళి చేసిందే వారిని చుట్టుముట్టింది. 35) సాటి కల్పించినవారు ఇలా అంటారు ''అల్లాహ్ కోరి ఉన్నట్లయితే మేముగాని మా తాత ముత్తాతలుగానీ ఆయన తప్ప ఇంకెవ్వరినీ ఆరాధించి ఉండేవాళ్ళం కాదు. ఆయన ఆదేశంలేకుండా ఏ వస్తువునూ నిషేధించి ఉండేవారము కూడా కాదు'' వారికి పూర్వం వారు కూడా ఇటువంటి సాకులే చెప్పేవారు. ప్రవక్తలపై విషయాన్ని స్పష్టంగా అందజేసే బాధ్యత మాత్రమే ఉంది. 36) మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపచేస్తాము. ''అల్లాహ్‌నే ఆరాధించండి మిథ్యాదైవాలకు దూరంగా వుండండి. అయితే వారిలో కొందరికి అల్లాహ్ సన్మార్గాన్నీ ప్రసాదించాడు. మరి కొందరిని మార్గభ్రష్టత్వం వరించింది. భూమిలో సంచరించి చూడండి, తిరస్కారులకు ఎలాంటి గతి పట్టిందో 37) ప్రవక్తా! వారికి సన్మార్గం లభించాలని నీవు ఎంత కాంక్షించినా అల్లాహ్ తాను వక్రమార్గం పట్టించేవారికి సన్మార్గం చూపడు. ఇటువంటి వారికి సహాయకులెవరూ ఉండరు. 38) వీరు అల్లాహ్ పేరుతో దృఢమైన ప్రమాణాలు చేసి ఇలా అంటారు ''చనిపోయిన వారిని ఎవరినీ అల్లాహ్ మళ్లీ బ్రతికించి లేపడు''. ఎందుకు లేపడు? ఇది ఆయన చేసిన వాగ్దానం. దానిని నెరవేర్చడం అతని విధి. కాని చాలామందికి ఈ విషయం తెలియదు. 39) ఎందుకంటే వారిమధ్య అల్లాహ్ వారు విభేదిస్తూ ఉన్నటువంటి యదార్థాన్నీ బహిర్గతం చెయ్యడానికి, సత్యతిరస్కారులు తాము అసత్యవంతులమని తెలుసుకోవడానికి 40) ఒక వస్తువును ఉనికిలోనికి తీసుకురావడానికి మా ఒక్క మాట చాలు. మేము తలచుకొన్నప్పుడు దానిని ''అయిపో'' అని అంటే చాలు అది అయిపోతుంది. 41) హింసించబడిన తరువాత అల్లాహ్ మార్గంలో వలసపోయిన వారికి మేము ప్రపంచంలో తప్పకుండా మంచి నివాసాన్ని ప్రసాదిస్తాము. పరలోక ప్రతిఫలం ఇంతకంటే గొప్పది. వాళ్ళు తెలుసుకొంటే ఎంతో బాగుండేది. 42) అంటే సహనం చూపినటువంటి వారూ, తమ ప్రభువుపైనే నమ్మకం గలవారు. 43) ప్రవక్తా! మేము నీకు పూర్వం కూడా ప్రవక్తలను పంపినప్పుడల్లా మానవులనే ప్రవక్తలుగా పంపాము.

الَّذِينَ تَتَوَفَّاهُمُ الْمَلَائِكَةُ
طَيِّبِينَ ۙ يَقُولُونَ سَلَامٌ عَلَيْكُمُ ۙ ادْخُلُوا الْجَنَّةَ بِمَا
كُنتُمْ تَعْمَلُونَ ﴿٣٢﴾ هَلْ يَنظُرُونَ إِلَّا أَن تَأْتِيَهُمُ
الْمَلَائِكَةُ أَوْ يَأْتِيَ أَمْرُ رَبِّكَ ۚ كَذَٰلِكَ فَعَلَ
الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ وَمَا ظَلَمَهُمُ اللَّهُ وَلَٰكِن
كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿٣٣﴾ فَأَصَابَهُمْ سَيِّئَاتُ مَا
عَمِلُوا وَحَاقَ بِهِم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٣٤﴾ وَ
قَالَ الَّذِينَ أَشْرَكُوا لَوْ شَاءَ اللَّهُ مَا عَبَدْنَا مِن دُونِهِ
مِن شَيْءٍ نَّحْنُ وَلَا آبَاؤُنَا وَلَا حَرَّمْنَا مِن دُونِهِ
مِن شَيْءٍ ۚ كَذَٰلِكَ فَعَلَ الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ فَهَلْ
عَلَى الرُّسُلِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ ﴿٣٥﴾ وَلَقَدْ بَعَثْنَا
فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا أَنِ اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا
الطَّاغُوتَ ۖ فَمِنْهُم مَّنْ هَدَى اللَّهُ وَمِنْهُم مَّنْ
حَقَّتْ عَلَيْهِ الضَّلَالَةُ ۚ فَسِيرُوا فِي الْأَرْضِ
فَانظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ﴿٣٦﴾ إِن
تَحْرِصْ عَلَىٰ هُدَاهُمْ فَإِنَّ اللَّهَ لَا يَهْدِي مَن يُضِلُّ
وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٣٧﴾ وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ
أَيْمَانِهِمْ ۙ لَا يَبْعَثُ اللَّهُ مَن يَمُوتُ ۚ بَلَىٰ وَعْدًا
عَلَيْهِ حَقًّا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٨﴾
لِيُبَيِّنَ لَهُمُ الَّذِي يَخْتَلِفُونَ فِيهِ وَلِيَعْلَمَ الَّذِينَ
كَفَرُوا أَنَّهُمْ كَانُوا كَاذِبِينَ ﴿٣٩﴾ إِنَّمَا قَوْلُنَا لِشَيْءٍ
إِذَا أَرَدْنَاهُ أَن نَّقُولَ لَهُ كُن فَيَكُونُ ﴿٤٠﴾ وَالَّذِينَ
هَاجَرُوا فِي اللَّهِ مِن بَعْدِ مَا ظُلِمُوا لَنُبَوِّئَنَّهُمْ
فِي الدُّنْيَا حَسَنَةً ۖ وَلَأَجْرُ الْآخِرَةِ أَكْبَرُ ۚ لَوْ كَانُوا
يَعْلَمُونَ ﴿٤١﴾ الَّذِينَ صَبَرُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٤٢﴾
وَمَا أَرْسَلْنَا مِن قَبْلِكَ إِلَّا رِجَالًا نُّوحِي إِلَيْهِمْ
فَاسْأَلُوا أَهْلَ الذِّكْرِ إِن كُنتُمْ لَا تَعْلَمُونَ ﴿٤٣﴾

బిల్‌బయ్యినాతి వజ్జుబుర్ ...

بِالْبَيِّنٰتِ وَالزُّبُرِ ؕ وَاَنْزَلْنَاۤ اِلَيْكَ الذِّكْرَ لِتُبَيِّنَ
لِلنَّاسِ مَا نُزِّلَ اِلَيْهِمْ وَلَعَلَّهُمْ يَتَفَكَّرُوْنَ ﴿٤٤﴾
اَفَاَمِنَ الَّذِيْنَ مَكَرُوا السَّيِّاٰتِ اَنْ يَّخْسِفَ اللّٰهُ
بِهِمُ الْاَرْضَ اَوْ يَاْتِيَهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا
يَشْعُرُوْنَ ﴿٤٥﴾ اَوْ يَاْخُذَهُمْ فِيْ تَقَلُّبِهِمْ فَمَا هُمْ
بِمُعْجِزِيْنَ ﴿٤٦﴾ اَوْ يَاْخُذَهُمْ عَلٰى تَخَوُّفٍ ؕ فَاِنَّ رَبَّكُمْ
لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿٤٧﴾ اَوَلَمْ يَرَوْا اِلٰى مَا خَلَقَ اللّٰهُ مِنْ شَيْءٍ
يَّتَفَيَّؤُا ظِلٰلُهٗ عَنِ الْيَمِيْنِ وَالشَّمَآئِلِ سُجَّدًا لِّلّٰهِ
وَهُمْ دٰخِرُوْنَ ﴿٤٨﴾ وَلِلّٰهِ يَسْجُدُ مَا فِي السَّمٰوٰتِ وَمَا
فِي الْاَرْضِ مِنْ دَآبَّةٍ وَّالْمَلٰٓئِكَةُ وَهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ﴿٤٩﴾
يَخَافُوْنَ رَبَّهُمْ مِّنْ فَوْقِهِمْ وَيَفْعَلُوْنَ مَا يُؤْمَرُوْنَ ﴿٥٠﴾

వారివైపునకు మేము మా సందేశాలను వహీ ద్వారా పంపుతూ ఉండేవారము. మీకు తెలియకపోతే పండితులను అడిగి తెలుసుకోండి. 44) స్పష్టమైన నిదర్శనాలతోను, గ్రంథాలతోను ఇప్పుడు ఈ గ్రంథాన్ని నీపై అవతరింపచేశాము. నీవు ప్రజలకు వారికోసం అవతరింపచేయబడిన ఉపదేశాన్ని స్పష్టంగా వివరించటానికి ప్రజలు కూడా ఆలోచించడానికి. 45) అత్యంత దుష్టపన్నాగాలను పన్నుతున్న వారిని అల్లాహ్ భూమిలో దిగబడిపోయేలా చేస్తాడనీ లేదా వారికి అనుమానం కూడా కలుగని దిక్కునుండి వారిపై శిక్షను తీసుకు వస్తాడనీ 46) లేదా వారు తిరుగాడుతూ వున్నప్పుడు అకస్మాత్తుగా పట్టుకుంటే, వారుమాత్రం ఆయనను అశక్తుడు చేయలేరు. 47) లేదా రాబోయే ఆపదను గురించి భయపడి తప్పించుకోడానికి వారు జాగ్రత్తపడుతున్న స్థితిలో వారిని పట్టుకుంటాడనీ వారికి ఏ మాత్రం భయం లేదా? యదార్థంగా నీ ప్రభువు మృదుహృదయుడు, కరుణామయుడూను 48) వారు అల్లాహ్ సృష్టించిన ఏ వస్తువునూ అది అల్లాహ్ సాన్నిధ్యంలో సాష్టాంగపడుతూ తన నీడను కుడి ఎడమలవైపునకు ఎలా త్రిప్పుతూ ఉంటుందో గమనించరా? ఈ విధంగా అన్నీ వినమ్రతను ప్రదర్శిస్తున్నాయి. 49) భూమిలోనూ, ఆకాశంలోనూ ఉన్న సమస్త జీవరాసులూ, దైవదూతలు అల్లాహ్ ముందు సాష్టాంగపడుతున్నారు. వారు ఎంత మాత్రము అహంకారంగా ప్రవర్తించడం లేదు. 50) తమపై వున్న ప్రభువునకు భయపడుతున్నారు. తమకు ఇవ్వబడిన ఆజ్ఞ ప్రకారమే పనిచేస్తున్నారు.

---

**వాక్యాల అనుబంధం :**

వెనుకటి వాక్యాల్లో ఖుర్ ఆన్ గ్రంథాన్ని తిరస్కరిస్తున్నవారు దాన్ని తాత, ముత్తాతల కట్టుకథలను ప్రగల్భాలు పలికేవారు నరకంలో ప్రవేశిస్తారనీ, అక్కడ కఠిన శిక్షలకు గురవుతారనీ పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్ ఆన్‌ని విశ్వసించిన వారు, దాని బోధనల ప్రకారం ఆచరించేవారు స్వర్గంలో ప్రవేశిస్తారనీ అక్కడ లెక్కలేనన్ని అనుగ్రహాలు ఉంటాయనీ పేర్కొనబడింది.

**30-50 వాక్యాల వ్యాఖ్యానం :**

30-32లో దైవభక్తుల 1గురించి ప్రస్తావించబడింది. దీనికి ముందువాక్యంలో నరకవాసుల గురించి ప్రస్తావించబడింది. దైవభీతి పరులతో మీ ప్రభువు ఏమి అవతరింపచేసాడు అని ప్రశ్నిస్తే వారు మా ప్రభువు ఖుర్ ఆన్ గ్రంథాన్ని అవతరింపచేశాడు మా కొరకు అది ఉత్తమమైనదీ, అనుగ్రహం కూడాను అని సమాధానం ఇస్తారు. ఆ తరువాత అల్లాహ్(త) తన దాసులతో చేసిన వాగ్దానాన్ని పేర్కొన్నాడు. ''భూలోకంలో సత్కార్యాలు చేసినవారికి గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడనీ, తీర్పు దినంనాడు అంతకంటే గొప్ప ప్రతిఫలం ప్రసాదించబడుతుంది.'' దైవభీతి పరులకు ఉత్తమమైన గృహం లభిస్తుంది. అల్లాహ్(త) ఈ సురాలోని 97 వాక్యంలో ఇలా ఆదేశించాడు.

పురుషుడైనా, స్త్రీ అయినా సత్కార్యాలు చేస్తే విశ్వాసి అయి వుంటే, అతనిని ప్రపంచంలో పరిశుద్ధ జీవితం గడిపేలా చేస్తాము. ఇటువంటి వారికి వారి ఉత్తమ కార్యాలకు అనుగుణంగా ప్రతిఫలాలను ప్రసాదిస్తాము. (16-97)

దైవాభీతిపరులకొరకు తయారు చేయబడిన స్వర్గం గురించి వర్ణించబడింది. అందులో వృక్షాలు వుంటాయి, నదులు, కాలువలు, కోటలు, భవనాలు, సుకన్యలు వుంటారు. తినే, త్రాగే పదార్థాలన్నీ వుంటాయి. ఇంకా అల్లాహ్ తరుపున గొప్ప గౌరవం లభిస్తుంది. అక్కడ వారు ఏది కోరితే అది లభిస్తుంది. దైవభీతిపరులకు ఇలాంటి ప్రతిఫలమే లభిస్తుందని హితబోధ చేయబడింది.

దుష్కార్యాల ద్వారా తమను తాము అన్యాయం చేసుకోని పుణ్యాత్ములు మరణ సమయంలో దైవదూతలు వారివద్దకు వచ్చి గౌరవంగా, ప్రేమతో సలామ్ చేస్తారు. శుభవార్త తెలియచేస్తారు. ఇంకా ఇలా అంటారు ''మీరు మీ సత్కార్యాలకు ప్రతిఫలంగా స్వర్గంలో ప్రవేశించండి. సురేపుస్సిలత్‌లో కూడా అల్లాహ్(త) ఇలా ఆదేశించాడు'' (30వ వాక్యం) (తైసీరుర్రహ్మాన్)

35,36 వాక్యాల్లో అల్లాహ్(త) అవిశ్వాసుల తప్పుడు భావాన్ని ఖండించాడు. అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధిస్తున్న మేము, లేదా అతని ఆజ్ఞ లేకుండా వస్తువులను నిషిద్ధం చేసుకుంటున్న మేము అపరాధులమైతే అల్లాహ్(త) తన శక్తితో మమ్మల్ని వారించడెందుకు? ఆయన అలా చేస్తే మేము వాటిని ఎన్నటికి చేయలేము. ఆయన వారించడం లేదంటే ఇవన్నీ ఆయన ఇష్టప్రకారం జరుగుతున్నాయన్నమాట అని వాదించేవారు. ప్రవక్తల బాధ్యత కేవలం సందేశాన్ని అందచేయడమే. ఎందుకంటే అల్లాహ్ ప్రతిజాతిలోనూ ప్రవక్తను పంపించాడు. గ్రంధాల అవతరింపచేశాడు. ప్రతి ప్రవక్త వచ్చి అన్నింటికంటే ముందు తన జాతిని విగ్రహారాధన నుండి దూరంచేసే ప్రయత్నం చేశాడు. అంటే అల్లాహ్‌కు విగ్రహారాధన అంటే ఏమాత్రం ఇష్టం లేదు. దీనితరువాత కూడా మీరు ప్రవక్తలను తిరస్కరించి వక్రమార్గాన్ని అవలంబిస్తే దైవశిక్షనుండి మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. అల్లాహ్‌మానవులపై దయచూపి స్వాతంత్రాన్ని ప్రసాదించాడు. ఇదంతా వారిని పరీక్షించే ఉద్దేశ్యంతోనే. మన ప్రవక్త(స) ఈ సందేశాన్ని అందచేసి ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేయరాదని వివరించారు. ఈ స్వాతంత్రాన్ని దైవ ప్రీతి కొరకు వినియోగించమని బోధించారు. మన ప్రవక్త చేయగలిగినదంతా చేశారు. ఒక వేళ మీరు ఈ అవకాశాన్ని దుర్వినియోగ పరచిసాటి కల్పిస్తే దానికి పర్యవసానం శాశ్వత శిక్షగా ప్రత్యక్షమవుతుంది. ప్రతి జాతిలో ప్రవక్తను పంపి కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని ఆదేశించడం జరిగింది. కాని మార్గభ్రష్టతకు గురయినవారు దాన్ని తిరస్కరించారు.

37వ వాక్యంలో ఓ ప్రవక్తా! అందరూ రుజుమార్గాన్నే అవలంబించాలని నీవు కాంక్షిస్తున్నావు. కాని దైవనిర్ణయం ప్రకారం మార్గభ్రష్టతకు గురయినవారిని ఋజుమార్గం ప్రసాదించడం జరుగదు .వీరు తమ పర్యవసానాన్ని చవిమాడడం తథ్యం. అక్కడ వారికి ఎటువంటి సహాయం అందదు. (అహ్సనుల్ బయాన్)

38- అవిశ్వాసులు ప్రమాణాలు చేసి అల్లాహ్ చనిపోయినవారిని మళ్ళీ సజీవులుగా చేయడని ప్రగల్భాలు పలికేవారు. మరణానంతరం జీవితాన్ని అసంభవంగా భావించారు. ప్రవక్తలను తిరస్కరించారు. వారికి వ్యతిరేకంగా నడుం కట్టారు. మరణానంతరం జీవితం వాస్తవమని, ఇది అల్లాహ్ వాగ్దానం అనీ, చాలామంది అజ్ఞానం కారణంగా ప్రవక్తలను ధిక్కరించారని, చివరికి అవిశ్వాసపు కోరల్లో చిక్కుకున్నారనీ పేర్కొనబడింది.

39- ఇందులో మరణానంతర జీవిత ఉద్దేశాన్ని ప్రస్తావించడం జరిగింది. ఆరోజు ప్రజల అభిప్రాయ బేధాలు తొలగించడం జరుగుతుంది. సత్కార్యాలకు, దుష్కార్యాలకు పూర్తి ప్రతిఫలం లభిస్తుంది.(నజ్మ్ 31-53) అప్పుడు అవిశ్వాసులు తాము ప్రమాణాలు చేసి పలికినవన్నీ ప్రగల్భాలే అని తెలుసుకుంటారు.

40- అల్లాహ్ శక్తి సామర్ధ్యాలను గురించి ప్రస్తావించబడింది. సర్వశక్తివంతుడు ఒకవేళ దేన్నయినా సృష్టించదలిస్తే కేవలం ''అయిపో'' అంటే అది అయిపోతుంది. మరణానంతరం జీవితం కూడా అటువంటిదే. ఆదేశః ఇలా ఉంది (50-54), (31-28) అల్లాహ్(త) ఆదేశాలను ఎవరు తిరస్కరించనూలేరు. వ్యతిరేకించనూ లేరు. ఎందుకంటే ఆయన ఒకడే సృష్టికర్త, అందరిపై ఆధిక్యత గల వాడు అందరికన్నా గొప్పవాడు సమస్తము ఆయన ఆధీనంలోనే వున్నాయి. ఆయనే గొప్పవాడు.. ఆయన తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు.

43-అంటే గ్రంథ ప్రజలు వారిపై దైవగ్రంథం అవతరించబడింది. అల్లాహ్ పంపిన ప్రవక్తలందరూ మానవులేనని అన్నీ గ్రంథాల్లో ఉంది. దైవదూతను ప్రవక్తగా ఏనాడూ పంపడం జరగలేదు. ఇది చారిత్రాత్మక వాస్తవం. ఎవరికైనా దీనిగురించి తెలియకపోతే గ్రంథ ప్రజలను అడిగి తెలుసుకోవచ్చు.

గ్రంథప్రజలు ప్రవక్తగా మానవులే పంపబడ్డారని భావంచేవారు. ఉదాహరణకు ప్రవక్తలుగా పంపబడిన మూసా(అ), ఈసా(అ) కూడా మానవులే. బైబిల్‌లో వీరి బాల్యం గురించి ప్రస్తావించబడింది. వీరి సంరక్షణ గురించి కూడా వుంది. అవిశ్వాసుల ప్రవక్త (స) మానవులయి నందువల్ల తిరస్కరించేవారు. అందువల్లే ఖుర్ ఆన్ గ్రంథ ప్రజలకు తెలిసి ఉన్న ఈ వాస్తవాన్ని గుర్తు చేయడం జరిగింది. దీనిద్వారా ఖుర్ ఆన్‌ని సమర్ధించే, ధృవీకరించే ఇతర గ్రంథాల వాక్యాలను ప్రస్తావించవచ్చునని అర్థం అవుతుంది.

ఖుర్ ఆన్ ఈ చారిత్రాత్మక వాస్తవాన్ని తెలుసుకోవడానికి గ్రంథప్రజలను అడిగి తెలుసుకోండని ఆదేశించింది. దీనివల్ల ఉన్న అనుమానాలు, అపోహలు తొలగిపోవాలని ఎవ్వరైనా సరే అయితే జ్ఞానం ఉన్నవారికే కానీ, జ్ఞానం లేని వారికి కాదు. (దావతుల్ ఖుర్ ఆన్)

---

## 51-74 వాక్యాల అనువాదం.

(51) అల్లాహ్(త) ఇలా ఆదేశించాడు : '' ఇద్దరు దేవుళ్ళుగా చేసుకోకండి. నిస్సందేహంగా దేవుడు ఒక్కడే, కనుక మీరు నాకే భయపడండి'' 52) ఆకాశాలలో, భూమిలో ఉన్నదంతా ఆయనదే, కేవలం ఆయన ధర్మం మాత్రమే శాశ్వతం, అలాంటప్పుడు, మీరు అల్లాహ్‌ను కాదని ఇతరులకు భయపడతారా? 53) మీకు లభిస్తున్న ఏ అనుగ్రహం అయినా సరే అది అల్లాహ్ తరుపునుండే లభిస్తుంది., మీకేదైనా ఆపద వచ్చినపుడు మీరు మీ మొరలతో ఆయన వైపునకే పరిగెత్తుతారు. 54) కాని అల్లాహ్ కల్పించడం ఆ కష్టాన్ని తొలగించినపుడు మీలో ఒక వర్గం ఒక్కసారిగా తన ప్రభువునకు సాటి కల్పించడం ప్రారంభిస్తుంది. 55) అల్లాహ్ చేసిన ఉపకారానికి కృతఘ్నుతగా, సరే, మంచిది, సుఖాలను అనుభవించండి. త్వరలోనే మీరు తెలుసుకుంటారు. 56) ఏమాత్రం తెలియని

وَقَالَ اللّٰهُ لَا تَتَّخِذُوْٓا اِلٰهَيْنِ اثْنَيْنِ ۚ اِنَّمَا هُوَ اِلٰهٌ
وَّاحِدٌ ۚ فَاِيَّايَ فَارْهَبُوْنِ ﴿٥١﴾ وَلَهٗ مَا فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ وَلَهُ الدِّيْنُ وَاصِبًا ۭ اَفَغَيْرَ اللّٰهِ تَتَّقُوْنَ ﴿٥٢﴾ وَمَا
بِكُمْ مِّنْ نِّعْمَةٍ فَمِنَ اللّٰهِ ثُمَّ اِذَا مَسَّكُمُ الضُّرُّ
فَاِلَيْهِ تَجْــَٔــرُوْنَ ﴿٥٣﴾ ثُمَّ اِذَا كَشَفَ الضُّرَّ عَنْكُمْ اِذَا
فَرِيْقٌ مِّنْكُمْ بِرَبِّهِمْ يُشْرِكُوْنَ ﴿٥٤﴾ لِيَكْفُرُوْا بِمَآ
اٰتَيْنٰهُمْ ۭ فَتَمَتَّعُوْا ۣ فَسَوْفَ تَعْلَمُوْنَ ﴿٥٥﴾ وَيَجْعَلُوْنَ
لِمَا لَا يَعْلَمُوْنَ نَصِيْبًا مِّمَّا رَزَقْنٰهُمْ ۭ تَاللّٰهِ لَتُسْـَٔــلُنَّ
عَمَّا كُنْتُمْ تَفْتَرُوْنَ ﴿٥٦﴾

وَيَجْعَلُونَ لِلَّهِ الْبَنَاتِ
سُبْحَانَهُ ۙ وَلَهُم مَّا يَشْتَهُونَ ﴿٥٧﴾ وَإِذَا بُشِّرَ أَحَدُهُم
بِالْأُنثَىٰ ظَلَّ وَجْهُهُ مُسْوَدًّا وَهُوَ كَظِيمٌ ﴿٥٨﴾
يَتَوَارَىٰ مِنَ الْقَوْمِ مِن سُوءِ مَا بُشِّرَ بِهِ ۚ أَيُمْسِكُهُ
عَلَىٰ هُونٍ أَمْ يَدُسُّهُ فِي التُّرَابِ ۗ أَلَا سَاءَ مَا
يَحْكُمُونَ ﴿٥٩﴾ لِلَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ
مَثَلُ السَّوْءِ ۖ وَلِلَّهِ الْمَثَلُ الْأَعْلَىٰ ۚ وَهُوَ الْعَزِيزُ
الْحَكِيمُ ﴿٦٠﴾ وَلَوْ يُؤَاخِذُ اللَّهُ النَّاسَ بِظُلْمِهِم مَّا
تَرَكَ عَلَيْهَا مِن دَابَّةٍ وَلَٰكِن يُؤَخِّرُهُمْ
إِلَىٰ أَجَلٍ مُّسَمًّى ۖ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا
يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا يَسْتَقْدِمُونَ ﴿٦١﴾ وَيَجْعَلُونَ
لِلَّهِ مَا يَكْرَهُونَ وَتَصِفُ أَلْسِنَتُهُمُ الْكَذِبَ أَنَّ
لَهُمُ الْحُسْنَىٰ ۖ لَا جَرَمَ أَنَّ لَهُمُ النَّارَ وَأَنَّهُم
مُّفْرَطُونَ ﴿٦٢﴾ تَاللَّهِ لَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ
مِّن قَبْلِكَ فَزَيَّنَ لَهُمُ الشَّيْطَانُ أَعْمَالَهُمْ فَهُوَ
وَلِيُّهُمُ الْيَوْمَ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾ وَمَا
أَنزَلْنَا عَلَيْكَ الْكِتَابَ إِلَّا لِتُبَيِّنَ لَهُمُ الَّذِي
اخْتَلَفُوا فِيهِ ۙ وَهُدًى وَرَحْمَةً لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٦٤﴾
وَاللَّهُ أَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَحْيَا بِهِ الْأَرْضَ
بَعْدَ مَوْتِهَا ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لِّقَوْمٍ
يَسْمَعُونَ ﴿٦٥﴾ وَإِنَّ لَكُمْ فِي الْأَنْعَامِ لَعِبْرَةً ۖ
نُّسْقِيكُم مِّمَّا فِي بُطُونِهِ مِن بَيْنِ فَرْثٍ وَدَمٍ
لَّبَنًا خَالِصًا سَائِغًا لِّلشَّارِبِينَ ﴿٦٦﴾ وَمِن ثَمَرَاتِ
وَاللَّهُ فَضَّلَ بَعْضَكُمْ عَلَىٰ بَعْضٍ فِي الرِّزْقِ ۚ
فَمَا الَّذِينَ فُضِّلُوا بِرَادِّي رِزْقِهِمْ عَلَىٰ مَا مَلَكَتْ
أَيْمَانُهُمْ فَهُمْ فِيهِ سَوَاءٌ ۚ أَفَبِنِعْمَةِ اللَّهِ

వారిని మేము ప్రసాదించిన ఉపాధిలో భాగస్వాములుగా నిర్ణయిస్తున్నారు. అల్లాహ్ సాక్షి ఈ అసత్యాన్ని గురించి మిమ్మల్ని తప్పని సరిగా ప్రశ్నించడం జరుగుతుంది. 57) వారు పరిశుద్ధుడైన అల్లాహ్‌కు కుమార్తెలను కల్పిస్తున్నారు. మరి వారికోసమేమో తమకిష్టమైంది. 58) వారిలో ఎవరికైనా కుమార్తె పుట్టిందనే శుభవార్త అందితే, అతడి ముఖాన్ని నల్లని ఛాయలు ఆవరిస్తాయి. అతడు మనోవేదనకు గురౌతాడు. 59) ఈ దుర్వార్త విన్న తర్వాత ఇక ప్రజలకు ఎలా ముఖం చూపాలని నక్కినక్కి తిరుగుతూ వుంటాడు. అవమానాన్ని భరిస్తూ కూతుర్ని ఇంట్లో వుంచుకోవాలా లేక ఆమెను మట్టిలో పాతిపెట్టాలా? అని ఆలోచిస్తాడు. చూడు! వారు ఎలాంటి దుష్టనిర్ణయాలు తీసుకుంటున్నారో 60) పరలోకాన్ని విశ్వసించని వారే చెడు ఉపమానాలకు తగినవారు. ఇక అల్లాహ్ అందరికంటే ఉన్నతమైన ఉపమానం కలవాడు. ఆయనే అందరి పై ప్రాబల్యం గలవాడు. పరిపూర్ణ వివేకం గలవాడూను. 61) ఒకవేళ అల్లాహ్ ప్రజలను వారి దుర్మార్గాలకు బదులుగావెంటనే పట్టుకో దలిస్తే, భూమిపై ఏ ప్రాణినీ వదలిపెట్టడు. కాని ఆయన అందరికీ ఒక నిర్ణీతకాలం వరకు గడువు ఇస్తాడు. వారి సమయం వచ్చేసినపుడు ఒక ఘడియకూడా ముందు, వెనుక కాజాలదు. 62)తమకోసం ఇష్టపడని వాటిని వారు అల్లాహ్ కోసం కల్పిస్తున్నారు. తమకోసం అంతా శుభమే ఉందని వారి నాలుకలు అసత్యం పలుకుతున్నాయి. వారికోసం ఉన్నది కేవలం నరకం మాత్రమే. అందరికంటే ముందు వారు అందులోకి తప్పనిసరిగా త్రోయబడతారు. 63) అల్లాహ్ సాక్షి! నీకు పూర్వం కూడా ఎన్నో జాతుల వద్దకు మేము ప్రవక్తలను పంపి వున్నాము. షైతాన్ వారి దుష్కార్యాలను వారికి ఆకర్షణీయమైనవిగా చేసి చూపాడు. ఆ షైతానునే ఈనాడు వారికి సంరక్షకుడై వున్నాడు. వారికొరకు వ్యధాభరితమైన శిక్ష గలదు. 64) మేము ఈ గ్రంధాన్ని నీపై అవతరింపచేయడానికి కారణం, వారు గురయిన విభేదాల వాస్తవాన్ని నీవు వారికి విశదపరచాలని ఇంకా ఈ గ్రంధం విశ్వసించేవారికోసం మార్గదర్శకత్వము మరియు కారుణ్యమూను. 65) అల్లాహ్ ఆకాశం నుండి నీళ్ళను కురిపించాడు. దానిద్వారా నిర్జీవంగా పడివున్న భూమికి ప్రాణం పోశాడు. యదార్ధంగా ఇందులో వినేవారి కొరకు ఒక సూచన ఉంది. 66) మీకు పశువులలో కూడా ఒక గుణపాఠం ఉంది. వాటి గర్భంలో పేడ, రక్తానికి మధ్యనుండి స్వచ్ఛమైన పాలను మేము మీకు త్రాపిస్తున్నాము. అది త్రాగేవారికి ఎంతో కమ్మగా ఉంటుంది. 67) ఖర్జూరం, ద్రాక్షలనుండి కూడా మత్తు పానీయంగానూ, మంచి ఆహారంగాను ఉపయోగిస్తారు. నిస్సందేహంగా ఇందులో

النَّخِيْلِ وَالْاَعْنَابِ تَتَّخِذُوْنَ مِنْهُ سَكَرًا وَّ
رِزْقًا حَسَنًا ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝٦٧
وَاَوْحٰى رَبُّكَ اِلَى النَّحْلِ اَنِ اتَّخِذِيْ مِنَ
الْجِبَالِ بُيُوْتًا وَّمِنَ الشَّجَرِ وَمِمَّا يَعْرِشُوْنَ ۝٦٨
ثُمَّ كُلِيْ مِنْ كُلِّ الثَّمَرٰتِ فَاسْلُكِيْ سُبُلَ
رَبِّكِ ذُلُلًا ۭ يَخْرُجُ مِنْۢ بُطُوْنِهَا شَرَابٌ مُّخْتَلِفٌ
اَلْوَانُهٗ فِيْهِ شِفَاۗءٌ لِّلنَّاسِ ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً
لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝٦٩ وَاللّٰهُ خَلَقَكُمْ ثُمَّ يَتَوَفّٰىكُمْ
وَمِنْكُمْ مَّنْ يُّرَدُّ اِلٰٓى اَرْذَلِ الْعُمُرِ لِكَيْ لَا يَعْلَمَ
بَعْدَ عِلْمٍ شَـيْـــًٔا ۭ اِنَّ اللّٰهَ عَلِيْمٌ قَدِيْرٌ ۝٧٠
...
يَجْحَدُوْنَ ۝٧١ وَاللّٰهُ جَعَلَ لَكُمْ مِّنْ اَنْفُسِكُمْ
اَزْوَاجًا وَّجَعَلَ لَكُمْ مِّنْ اَزْوَاجِكُمْ بَنِيْنَ وَ
حَفَدَةً وَّرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ ۭ اَفَبِالْبَاطِلِ
يُؤْمِنُوْنَ وَبِنِعْمَتِ اللّٰهِ هُمْ يَكْفُرُوْنَ ۝٧٢ وَ
يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَمْلِكُ لَهُمْ رِزْقًا
مِّنَ السَّمٰوٰتِ وَالْاَرْضِ شَـيْـــًٔا وَّلَا يَسْتَطِيْعُوْنَ ۝٧٣
فَلَا تَضْرِبُوْا لِلّٰهِ الْاَمْثَالَ ۭ اِنَّ اللّٰهَ يَعْلَمُ وَ
اَنْتُمْ لَا تَعْلَمُوْنَ ۝٧٤

బుద్ధిమంతులకు ఒక గొప్ప సూచన ఉంది. 68) నీ ప్రభువు తేనెటీగకు వహీద్వారా ఈ విషయాన్ని తెలిపాడు. ''కొండల్లో, చెట్లపై, తడికలపై తీగలతో నీ తొట్టెలను నిర్మించుకో 69) అన్నిరకాల పండ్లరసాన్ని పీల్చు. నీ ప్రభువు సుగమం చేసిన మార్గాలపై నడుస్తు ఉండు.''. దాని కడుపులోనుండి వివిధరంగుల పానకం ఒకటి వెలువడుతుంది. అందులో ప్రజల కొరకు వ్యాధినివారణ శక్తి వుంది. ఇందులో కూడా యదార్ధంగా ఆలోచించేవారి కొరకు ఒక సూచన ఉంది. 70) అల్లాహ్ మిమ్మల్ని పుట్టించాడు. తరువాత ఆయన మీకు మృత్యువును ప్రసాదిస్తాడు. మీలో ఒకడు అతి నికృష్టమైన వయస్సుకు చేర్చబడతాడు. జ్ఞానం పొందిన తరువాత కూడా ఏమీ తెలియని వానిగా అయ్యేందుకు యదార్ధంగా అల్లాహ్ మాత్రమే పరిపూర్ణజ్ఞాని, సంపూర్ణశక్తివంతుడూను. 71) అల్లాహ్ మీలో కొందరికి కొందరికంటే అధికంగా ఆహార సామాగ్రిని ప్రసాదించాడు. అయితే ఈ అధికంగా ఇవ్వబడినవారు తమ జీవన సామాగ్రిని తమ బానిసల వైపునకు మళ్ళించరు కదా. వారిద్దరూ జీవన సామాగ్రిలో సమాన భాగస్తులు అయ్యేటందుకు అల్లాహ్ అనుగ్రహాలనే వారు తిరస్కరిస్తున్నారా? 72) అల్లాహ్‌యే మీకోసం మీ జాతినుండే భార్యలను చేశాడు. ఆయనే ఆ భార్యలద్వారా మీకు కుమారులను, మనుమలను ప్రసాదించాడు. పరిశుద్ధ వస్తువులను మీకు తినడానికి ఇచ్చాడు. అయినా వారు అసత్యాన్నే విశ్వసిస్తున్నారా? అల్లాహ్ అనుగ్రహాల్నే తిరస్కరిస్తున్నారా? 73) అల్లాహ్‌ను వదలి ఆకాశాలనుండిగానీ, భూమినుండిగానీ వారికి ఆహారం ఇవ్వనటువంటి వారిని ఆ పని చెయ్యగల శక్తి లేనివారినీ పూజిస్తున్నారా? 74) కనుక అల్లాహ్‌కు ఉపమానాలను కల్పించకండి నిస్సందేహంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడు. మరి మీరు ఏమీ తెలియనివారు.

**వాక్యాల సంబంధం :**

విశ్వంలోని ప్రతీవస్తువు అల్లాహ్‌ను ప్రార్థిస్తుందనీ, అందువల్ల మానవులు కూడా కేవలం అల్లాహ్‌నే ప్రార్థించాలనీ వెనుకటి వాక్యాల్లో పేర్కొనబడింది. ఎందుకంటే మానవులందర్నీ అల్లాహ్‌యే సృష్టించాడు. అందరికీ ఆహారం ఇచ్చేవాడు ఆయనే. ఇంకా మానవుల వద్ద వున్నవన్నీ అల్లాహ్ వరప్రసాదాలే.

ఉదా : పాలు అల్లాహ్ యొక్క గొప్ప అనుగ్రహం. ఆవు శరీరంలో పాలు వుండవు. దానిలో రక్తం, పేడ వుంటాయి. అల్లాహ్(త) అనుగ్రహించి వాటినుండి పాలు వెలికితీస్తాడు. ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహమే. అదేవిధంగా తేనె అల్లాహ్ తరుపున ఒక గొప్ప అనుగ్రహమే. తేనెటీగలు రాత్రీ పగలు కష్టపడి టన్నులకొద్దీ తేనెను మానవులకు ఇస్తాయి. అయితే ఒక కిలో తేనె తయారుచేయడానికి తేనె టీగ వేలసంఖ్యలోని పుష్పాల ద్రవాన్ని పీల్చడం జరుగుతుంది.

అవిశ్వాసులు దైవదూతలను అల్లాహ్ కుమార్తెలుగా భావించి, అల్లాహ్‌ను వదలి వారిని ప్రార్ధించేవారు. అల్లాహ్(త) అవిశ్వాసులను ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు. ''మీరు కుమార్తెలంటే ఇష్టపడరు. కూతురు జన్మిస్తే అవమానంతో కృంగిపోయి ముఖాన్ని చాటేసుకొని తిరుగుతారు. ఆమెను సజీవఖననం చేసేందుకు సిద్ధమౌతారు. మీకు కొడుకులంటే ఇష్టం. మరి మీరు అల్లాహ్‌కు కుమార్తెలను అంటగడుతున్నారు. ఇది ఎంతమాత్రం ధర్మం కాదు.'' అల్లాహ్ ఒక్కడే ఆయనకు సంతానం లేదు.

**51-74 వాక్యాల వ్యాఖ్యానం :**

51- అంటే అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులు కారు. మానవులు కేవలం ఆయన్నే ఆరాధించాలి. ఆయన సాటిలేనివాడు ప్రతి వస్తువుకు సృష్టికర్త విశ్వమంతటికీ ప్రభువు.

52-నిర్మలమైన మనసుతో అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన్ని ప్రార్ధించడమే మీ పై విధిగా ఉంది. ఇలా ఆదేశించబడింది. (3-83) చూడండి. ఇంకా అల్లాహ్‌కు ఇతరులను సాటి కల్పించకండి. ఏకాగ్రతతో ఆయనకే విధేయత చూపండి. (39-2)ని చూడండి.

53- లాభనష్టాలు అల్లాహ్ చేతుల్లోనే వున్నాయి. ఆహారం, క్షేమం, ఆరోగ్యం, సహాయం అన్నీ అల్లాహ్ ప్రసాదాలే. మీకేదైనా సమస్య వస్తే దాన్నీ అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ పరిష్కరించలేరనే సంగతి మీకు తెలుసు. అందువల్లే మీరు అల్లాహ్ ముందు వినయ విధేయతలు పాటిస్తారు. ఆయన్నే వేడుకుంటారు. కష్ట సమయాల్లోల ఆయనవైపునకే మరులుతారు. అణకువతో ఆయన్నే ప్రార్ధిస్తారు. (17-67)

56- అంటే సుఖాల్లో ప్రజలు అతన్ని మరచి అతనికి సాటి కల్పిస్తారు. ఆయనకు సాటి కల్పించటం వల్ల వారు అల్లాహ్ అనుగ్రహాలను పొంది కృతఙ్ఞత చూపుతారు. ఆయన్ని తిరస్కరిస్తూ వుంటారు. ఆయనే వారిని కష్టాలనుండి గట్టెక్కిస్తాడు. ఆ తరువాత వారిని ఈ విధంగా హెచ్చరించడం జరిగింది. ''మంచిది కొన్ని రోజులు సుఖాలు అనుభవించండి. మీకిష్టమొచ్చినట్లు చేస్తూ వుండండి దాని పర్యవసానం తెలుస్తుంది.

(అల్‌ఫజ్‌లుల్ కబీర్)

57-60 మక్కా అవిశ్వాసులకు విగ్రహాల గురించీ, చిల్లర దేవతల గురించి ఏమీ తెలియకపోయినా వారినే తమ ఆరాధ్యులుగా భావించేవారు. వారి సాన్నిధ్యాన్ని పొందడానికి మొక్కుబడులు, బలులు, చెల్లించేవారు. వారి పేరున జబహ్ చేసేవారు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు (6-136)ని చూడండి.

వాళ్ళు చేస్తున్న నేరాల్లో ఇదీ ఉంది. వారు దైవదూతలను అల్లాహ్ కుమార్తెలుగా నిలబెట్టారు. అసలు ఆయన ఎవరినీ కనలేదు. ఆయన్ను ఎవరూ కనలేదు. ఇలాంటి విషయాలన్నిటికీ ఆయన అతీతుడు. వారు ఎంత నీచానికి ఒడి గట్టారంటే వారు అల్లాహ్‌కు కుమార్తెలను కల్పించారు. అయితే వారు కుమార్తెలంటే ఇష్టపడేవారు కాదు. వారు కుమారులంటే ఇష్టపడేవారు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు. (53-21,22)ని (37-154,153)ని చూడండి. అల్లాహ్(త) వారి నీచ పరిస్థితిని ప్రస్తావిస్తూ ఒకవేళ వారిలో ఎవరికైనా కుమార్తె జన్మిస్తే అవమానం భరించలేక ముఖాన్ని చాటేసుకొని తిరిగేవారు. ఆందోళనకు గురయ్యేవారు.

అలాంటప్పుడు వారు అవమానమైనా భరించాలి లేదా, సజీవ ఖననం అయినా చేయాలి. తమకోసం అవమానంగా భావించిన కుమార్తెలను అల్లాహ్‌కు అంటగడుతున్నారు. ఇది చాలా అన్యాయం అని అల్లాహ్ ఆదేశించాడు వీరు నీచమైన గుణాలు గల నీచాతినీచులని పేర్కొనడం జరిగింది. సంతానం కావాలని ఆరాటపడేది వారే, అర్ధించేదీ వారే. కుమార్తెలను అవమానభారంతో సజీవ ఖననం చేసేదీ వారే.

తీర్పు దినాన్ని తిరస్కరించినందువల్లే వారు ఈ నీచ గుణాలకు గురి అయ్యారు. అల్లాహ్‌వన్నీ ఉత్తమ గుణాలే. ఆయన మహోన్నతుడు, విశ్వానికి ప్రభువు. మంచి అంతా ఆయన చేతుల్లోనే ఉంది. ఆయన సర్వసమర్ధుడు. ఆయనకి ఎవరూ సాటిలేరు. ఆయనకు ఎవరూ సమానులు కారు. ఆయనకు సంతానం లేదు. ఆయన మహా వివేకవంతుడూను (తైసీరుర్రహ్మాన్).

61- ఆయన తన దయాగుణం వల్ల దాసుల అవిధేయత పట్ల ఆగ్రహించకుండా వారికి వ్యవధినిస్తూ ఓర్పు వహిస్తాడు. తాను దాసులకు ఇచ్చిన అనుగ్రహాలను వెంటనే వాక్కోడు వెంటనే విచారించడు. ఒకవేళ అవిధేయతకు పాల్పడిన వెంటనే అల్లాహ్ విచారించడం ప్రారంభిస్తే భూమిపై ఒక్క ప్రాణి కూడా మిగిలి ఉండేది కాదు. పాపాలు సర్వసామాన్యం అయితే మంచివారు శిక్షకు గురవుతారు. అయితే సజ్జనులకు తీర్పు దినంనాడు ప్రతిఫలం తప్పక లభిస్తుంది. (బుఖారి 2118, ముస్లిమ్ 1221, 2201) ఆయన తన వివేకం వల్ల వ్యవధి ఇస్తూ పోతాడు. ఎటువంటి కారణాలు వారు చూపకూడదని, వారి తరువాతి తరాలలో వారి సంతానం విశ్వసిస్తారనీ.

వారు అల్లాహ్ పట్ల అన్యాయంగా ప్రవర్తించేవారు. వారి నోరు అసత్యం పలికేది. వారి పర్యవసానం మహాగొప్పగా వుంటుందని, వారికి మంచి జరుగుతుందని, ఉభయ లోకాల్లోనూ సాఫల్యం ప్రాప్తిస్తుందని మోసం చేసేది. నరకమే వారి పర్యవసానం వారు నరకంలో అందరికంటే ముందు ప్రవేశించబడతారు.

64- ఇందులో ప్రవక్త(స)యొక్క గౌరవ స్థానం పేర్కొనబడింది. నమ్మకాల్లో ధార్మిక ఆదేశాల్లో యూదులు, క్రైస్తవులు, నాస్తికులు, విగ్రహారాధకులు ఇంకా ఇతర మతాలవారి మధ్య వున్న అభిప్రాయ భేదాలను ప్రవక్త(స) స్పష్టంగా వివరించారు. దానివల్ల సత్యాసత్యాలు బహిర్గతం అవుతాయి. ప్రజలు అసత్యానికి దూరంగా వుంటారు. (అహ్సనుల్‌బయాన్)

66-69 ఆయన ఒక్కడే ప్రభువని నిరూపించడం జరిగింది. అదేవిధంగా ఉత్తమ సృష్టికర్త అనీ, వివేచనపరుడని కూడా ప్రస్తావించడం జరిగింది. వీటన్నిటినీ రుజువు చేయడం జరిగింది. ఇలా ఆదేశించాడు. '' మీ ఆహారంలో మూడు పదార్థాలు ముఖ్యమైనవీ, రుచికరమైనవీను పాలు, పళ్ళరసం, తేనె ఇవి మీకందరికీ తెలుసు ఇవి మీకు రుచికరమైన ఆహారంగా పోషణగా నివారణగా ఉపయోగపడుతున్నాయి.

1) బాల్యంనుండి ముసలితనం వరకు అందరికీ ఇష్టమైన ఆహారం, పాలు. కాని ఆ పాలు ఎక్కడనుండి ఎలా వస్తాయో ఎప్పుడు వస్తాయో ఎప్పుడైనా గమనించారా? గమనిస్తే గుణపాఠం నేర్చుకోవడానికి ఇదే చాలు. పేడలాంటి మలినం తయారయ్యే శరీరంలోనే పాలు తయారవుతాయి. ఇది మీకు అన్ని విధాలా ఆరోగ్యకరమైనది. ఆ శరీరంలో ఇంకో ద్రవపదార్థం రక్తం ఉంటుంది. ఒకే శరీరంలో మలమూత్రాలు, రక్తం, పాలు తాయారవుతాయి. ఇంత వింతైన పరిశ్రమను నడుపుతున్న ఆ వివేకవంతుడు ఎవరు? అనేక మార్గాల ద్వారా మీకు వనరులు ప్రసాదిస్తున్న ఆ కారుణ్యమూర్తి ఎవరు? ఆ సర్వసృష్టికర్త ప్రభువు కారుణ్యమూర్తి లేకుండా ఇవన్నీ సంభవమా?

2) ఫలాల్లో అనేక రకాల పళ్లరసం తయారవుతుంది. వాటిని మీరు అనేక విధాలుగా ఉపయోగిస్తారు. ఉదా : ఖర్జూరం, ద్రాక్ష వాటిరసం ద్వారా మత్తు పానీయాలు తయావుతాయి. ఇంకా రుచికరమైన ధర్మసమ్మతమైన వంటకాలు కూడా తయారుచేస్తారు. అయితే ఈ పళ్ళు ఎలా పండుతాయి. వాటిలో ప్రతి ఒక్కటి పుష్టికరమైనదిగా, తియ్యగా ఉంటుంది. కాని ఇది ఎలా తయారవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? అదీ మట్టిలో. ఆ మట్టే

ఒక్క రవ్వ మీనోటిలో పడితే భరించలేరు. మీరు ఎండిన టెంకాయలను మట్టిలో విసిరేస్తారు. ఆ మట్టే ఆ టెంకాయ నుండి ఫలాలను ఇస్తుంది. ఎవరి ఆజ్ఞవల్ల ఆ మట్టి ఫలసంపదను మీకు ప్రసాదిస్తుంది. అవి ఎంతో రుచికరమైనవిగా, సువాసనలతో, పుష్టికరంగాను, వుంటాయి!

3) తేనెతుట్టెలను చూడండి. ఇవన్నీ మీకోసం రాత్రీ, పగలు తేనె తయారు చేసే ఫ్యాక్టరీలు. మీరు అనేక పూలను పళ్ళను చేర్చి ఒక్క చుక్క తేనె తయారుచేద్దామనుకున్నా చేయలేరు. కాని ఒక చిన్న ఈగ చేసి చూపిస్తుంది. క్రమశిక్షణ, శ్రమ, నిలకడ, సామూహికంగా నిరంతర కృషిచేస్తూ ఉంటుంది. దాని ప్రతి కదలిక మనల్ని ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది.

ఖుర్‌ఆన్ వాక్యాలను గమనించండి ఏవిధంగా దాని గురించి ప్రస్తావించిందో ఇదంతా అనేక పర్వాలతో కూడి ఉంది. దానికి నిర్దేశించిన మార్గాలను అవలంబిస్తూ పోతుంది. వాటిని తప్పడం ఎంతమాత్రం జరుగదు. దైవాజ్ఞాబద్ధులై పనిచేస్తూ పోతుంది. అందులో ప్రతివ్యక్తి దైవాదేశాలకు బద్ధులై తన బాధ్యతను నిర్వహిస్తున్నారు. దానిని తిరస్కరించడం అనేది వుండదు. ఇక్కడ తేనె గురించి ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. ఎందుకంటే ఇది అందరికీ తెలిసిందే ఇంకా వైద్యులు దీన్ని వ్యాధినివారణ మందుల్లో ఉపయోగిస్తారు. ఇంకా ఇది పౌష్టికాహారం కూడా. వహీ అంటే రహస్య సూచన అని అర్థం. దాని ద్వారా సృష్టితాలకు ఆదేశాలివ్వబడుతోంది. ఒక చిన్న ప్రాణిపై ఇంతపెద్ద కార్యభారాన్ని మోపిన ఆ సృష్టికర్త ఎంత గొప్పవాడో, ఎంత వివేకవంతుడో అర్థమౌతుంది. ఇది వింతల్లో మహావింత. (తర్‌జుమానుల్ ఖుర్ ఆన్)

---

**75-90 వాక్యాల అనువాదం :**

75) అల్లాహ్ ఒక ఉదాహరణను ఇస్తున్నాడు. ఒకడు బానిస, తన యజమానికి లోబడి వున్నాడు ఎటువంటి అధికారము లేనివాడు. ఇక రెండవ వాడు అతనికి మేము మా తరువునుండి మంచి ఉపాధిని ప్రసాదించాము. అతడు అందులోనుండి బహిరంగంగాను, రహస్యంగానూ, ఖర్చు చేస్తాడు. చెప్పడి వారిద్దరూ సమానులా? స్తోత్రం అల్లాహ్‌కే. కాని చాలామందికి తెలియదు. 76) అల్లాహ్ మరొక ఉదాహరణను ఇస్తున్నాడు. ఇద్దరు వ్యక్తులున్నారు. ఒకడు మూగవాడు, చెవిటివాడు ఏ పనీ చేయలేడు. తన యజమానికి భారమై కూర్చున్నాడు. ఆయన అతన్ని ఎక్కడికి పంపినా అతనివల్ల మంచిపని ఏదీ జరుగదు. ఇక రెండో మనిషి అతడు న్యాయం చెయ్యండి అని ఆజ్ఞాపిస్తాడు. స్వయంగా సన్మార్గంపై స్థిరంగా వున్నాడు. చెప్పడి, వారిద్దరూ సమానులా? 77) భూమిలోను, ఆకాశాలలోను దాగివున్న వాస్తవాల జ్ఞానం అల్లాహ్‌కు మాత్రమే కలదు. ప్రళయం సంభవించటానికి ఎంతోసేపు పట్టదు. కేవలం రెప్పపాటు కాలం తప్ప. లేదా దానికంటే కూడా తక్కువే. యదార్థంగా అల్లాహ్ సర్వసమర్థుడు.

ضَرَبَ اللّٰهُ مَثَلًا عَبْدًا
مَّمْلُوْكًا لَّا يَقْدِرُ عَلٰى شَیْءٍ وَّمَنْ رَّزَقْنٰهُ مِنَّا
رِزْقًا حَسَنًا فَهُوَ يُنْفِقُ مِنْهُ سِرًّا وَّجَهْرًا ؕ هَلْ
يَسْتَوٗنَ ؕ اَلْحَمْدُ لِلّٰهِ ؕ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝
وَضَرَبَ اللّٰهُ مَثَلًا رَّجُلَيْنِ اَحَدُهُمَاۤ اَبْكَمُ لَا
يَقْدِرُ عَلٰى شَیْءٍ وَّهُوَ كَلٌّ عَلٰى مَوْلٰىهُ ۙ اَيْنَمَا
يُوَجِّهْهُّ لَا يَاْتِ بِخَيْرٍ ؕ هَلْ يَسْتَوِیْ هُوَ ۙ وَمَنْ
يَّاْمُرُ بِالْعَدْلِ ۙ وَهُوَ عَلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝ وَلِلّٰهِ
غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَاۤ اَمْرُ السَّاعَةِ اِلَّا
كَلَمْحِ الْبَصَرِ اَوْ هُوَ اَقْرَبُ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَیْءٍ
قَدِيْرٌ ۝ وَاللّٰهُ اَخْرَجَكُمْ مِّنْۢ بُطُوْنِ اُمَّهٰتِكُمْ لَا
تَعْلَمُوْنَ شَيْـًٔا ۙ وَّجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ
وَالْاَفْـِٕدَةَ ۙ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝

78) అల్లాహ్ మిమ్మల్ని మీ మాతృగర్భాలనుండి మీరు ఏమీ ఎరుగని స్థితిలో ఉండగా బయటకి తీశాడు. ఆయన మీకు చెవులు ఇచ్చాడు. కళ్ళు ఇచ్చాడు. ఆలోచించే మనస్సు ఇచ్చాడు. మీరు కృతజ్ఞులు కావాలని 79) గగనంలో భద్రంగా విహరించే పక్షులను వారు ఎన్నడూ చూడలేదా? అల్లాహ్ తప్ప వాటిని క్రింద పడకుండా నిలిపి ఉంచినదెవరు? విశ్వాసులకు ఇందులో చాలా నిదర్శనాలున్నాయి. 80) అల్లాహ్ మీకోసం మీ గృహాలను శాంతినీ, విశ్రాంతినీ ఇచ్చే స్థలాలుగా తీర్చిదిద్దాడు. పశువుల చర్మాలతో ఆయన మీకోసం ఇళ్ళను చేశాడు. మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు బసచేసినప్పుడు అవి తేలికగా వుంటాయి. పశువుల మృదురోమాలతోనూ, ఉన్నితోనూ, వెంట్రుకలతోనూ మీకోసం ధరించే వస్తువులనూ, వాడుకొనే వస్తువులను, ఎన్నింటినో సృష్టించాడు. అవి జీవితకాలం అంతా మీకు ఉపయోగపడతాయి. 81) ఆయన తన సృష్టితాల ద్వారా మీకోసం నీడను ఏర్పాటు చేశాడు. పర్వతాలలో మీకోసం ఆశ్రయ స్థలాలను నిర్మించాడు. మిమ్మల్ని వేడిమినుండి కాపాడే దుస్తులను, యుద్ధంలో మిమ్మల్ని రక్షించే కవచాలను మీకు ప్రసాదించాడు. ఈవిధంగా ఆయన తన అనుగ్రహాలను మీకు పూర్తిగా ప్రసాదిస్తాడు. మీరు విధేయులవ్వాలని. 82) ఇక, ఒకవేళ వారు విముఖులైతే ప్రవక్తా! సత్యసందేశాన్ని స్పష్టంగా అందచెయ్యడమే నీ బాధ్యత. 83) వారు అల్లాహ్ అనుగ్రహాలను గుర్తిస్తున్నారు. అయినా వాటిని తిరస్కరిస్తున్నారు. అయితే వారిలో చాలావంది కృతఘ్నులే. 84) ఆరోజు మేము ప్రతిజాతినుండి ఒక సాక్షిని నిలబెడతాము. అవిశ్వాసులకు వాదించే అవకాశంగానీ, పశ్చాత్తాప అవకాశంగానీ ఇవ్వబడదు. 85) దుర్మార్గులు శిక్షను చూసిన తర్వాత వారిశిక్షను తగ్గించడం గానీ, వ్యవధి ఇవ్వడంగానీ, జరుగదు. 86) సాటి కల్పించిన వారు తాము అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టిన వారిని చూసి ఇలా అంటారు. ''ప్రభు! మేము నిన్ను వదలివేడుకుంటూ వుండిన భాగస్వాములు వీరే. అప్పుడు ఆ కల్పించిన దేవుళ్ళు ''మీరు అసత్యం పలుకుతున్నారు'' అని స్పష్టంగా సమాధానం ఇస్తారు. 87) అప్పుడు మీరంతా అల్లాహ్ ముందు వినమ్రులౌతారు. వారు ప్రపంచంలో చేస్తూ వుండిన

أَلَمْ يَرَوْا إِلَى
الطَّيْرِ مُسَخَّرَاتٍ فِي جَوِّ السَّمَاءِ مَا يُمْسِكُهُنَّ إِلَّا
اللَّهُ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ يُؤْمِنُونَ ﴿٧٩﴾ وَاللَّهُ
جَعَلَ لَكُمْ مِنْ بُيُوتِكُمْ سَكَنًا وَجَعَلَ لَكُمْ
مِنْ جُلُودِ الْأَنْعَامِ بُيُوتًا تَسْتَخِفُّونَهَا يَوْمَ
ظَعْنِكُمْ وَيَوْمَ إِقَامَتِكُمْ وَمِنْ أَصْوَافِهَا وَ
أَوْبَارِهَا وَأَشْعَارِهَا أَثَاثًا وَمَتَاعًا إِلَىٰ حِينٍ ﴿٨٠﴾
وَاللَّهُ جَعَلَ لَكُمْ مِمَّا خَلَقَ ظِلَالًا وَجَعَلَ لَكُمْ
مِنَ الْجِبَالِ أَكْنَانًا وَجَعَلَ لَكُمْ سَرَابِيلَ تَقِيكُمُ
الْحَرَّ وَسَرَابِيلَ تَقِيكُمْ بَأْسَكُمْ كَذَٰلِكَ يُتِمُّ
نِعْمَتَهُ عَلَيْكُمْ لَعَلَّكُمْ تُسْلِمُونَ ﴿٨١﴾ فَإِنْ تَوَلَّوْا
فَإِنَّمَا عَلَيْكَ الْبَلَاغُ الْمُبِينُ ﴿٨٢﴾ يَعْرِفُونَ نِعْمَتَ
اللَّهِ ثُمَّ يُنْكِرُونَهَا وَأَكْثَرُهُمُ الْكَافِرُونَ ﴿٨٣﴾ وَيَوْمَ
نَبْعَثُ مِنْ كُلِّ أُمَّةٍ شَهِيدًا ثُمَّ لَا يُؤْذَنُ لِلَّذِينَ
كَفَرُوا وَلَا هُمْ يُسْتَعْتَبُونَ ﴿٨٤﴾ وَإِذَا رَأَى الَّذِينَ ظَلَمُوا
الْعَذَابَ فَلَا يُخَفَّفُ عَنْهُمْ وَلَا هُمْ يُنْظَرُونَ ﴿٨٥﴾
وَإِذَا رَأَى الَّذِينَ أَشْرَكُوا شُرَكَاءَهُمْ قَالُوا رَبَّنَا
هَٰؤُلَاءِ شُرَكَاؤُنَا الَّذِينَ كُنَّا نَدْعُو مِنْ دُونِكَ
فَأَلْقَوْا إِلَيْهِمُ الْقَوْلَ إِنَّكُمْ لَكَاذِبُونَ ﴿٨٦﴾ وَأَلْقَوْا
إِلَى اللَّهِ يَوْمَئِذٍ السَّلَمَ وَضَلَّ عَنْهُمْ مَا كَانُوا

يَفْتَرُوْنَ ۝ اَلَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ
اللّٰهِ زِدْنٰهُمْ عَذَابًا فَوْقَ الْعَذَابِ بِمَا كَانُوْا
يُفْسِدُوْنَ ۝ وَيَوْمَ نَبْعَثُ فِيْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا
عَلَيْهِمْ مِّنْ اَنْفُسِهِمْ وَجِئْنَا بِكَ شَهِيْدًا عَلٰى
هٰٓؤُلَآءِ ؕ وَنَزَّلْنَا عَلَيْكَ الْكِتٰبَ تِبْيَانًا لِّكُلِّ
شَيْءٍ وَّهُدًى وَّرَحْمَةً وَّبُشْرٰى لِلْمُسْلِمِيْنَ ۝
اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآئِ ذِي
الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ
يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۝

కల్పనలన్నీ మటుమాయమౌతాయి. 88) అవిశ్వాసుల మార్గం అవలంబించి, ఇతరులను అల్లాహ్ మార్గం నుండి నిరోధించిన వారికి మేము శిక్షమీద శిక్ష విధిస్తాము. వారు ప్రపంచంలో రేపిన కల్లోలానికి ఫలితంగా. 89) మేము ప్రతి సంఘంనుండి ఒక సాక్షిని నిలబెట్టే రోజుగురించి, ప్రవక్తా! వారిని హెచ్చరించు. ఆ సాక్షి తన జాతికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాడు. వారికి వ్యతిరేకంగా సాక్ష్యమివ్వడానికి మేము నిన్ను తీసుకొని వస్తాము. మేము ఈ గ్రంథాన్ని నీపై అవతరింపచేశాము. అది ప్రతి విషయాన్నీ స్పష్టంగా వివరిస్తుంది. ఇంకా విశ్వాసులకు ఇందులో ఉపదేశం, కారుణ్యం శుభవార్తలు వున్నాయి. 90) న్యాయం చెయ్యండి అని, ఉపకారం చెయ్యండి అని బంధువుల హక్కులు నెరవేర్చండి అనీ అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు. చెడునూ, అశ్లీలాన్నీ, అన్యాయాన్నీ మితిమీరి ప్రవర్తించడాన్నీ నిషేధిస్తున్నాడు. మీరు గుణపాఠం నేర్చుకోవాలని ఆయన మీకు హితబోధ చేస్తున్నాడు.

---

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో అల్లాహ్(త) అవిశ్వాసుల, విగ్రహారాధకుల అవివేకాన్ని గురించి ప్రస్తావించాడు. వారు భూమ్యాకాశాలను సృష్టించిన అల్లాహ్‌ను వదలి ప్రాణంలేని విగ్రహాలను, వృక్షాలను పూజిస్తున్నారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో రెండు ఉదాహరణ ద్వారా అల్లాహ్‌కు సాటి కల్పించడం మహాపాపము, అపరాధము అని ఇతరులు ప్రాణంలేనివారని, బలహీనులని, చలనంలేనివారని స్పష్టం చేయడం జరిగింది.

మొదటి ఉదా : ఎల్లప్పుడు పేదల, అనాథల సేవచేసే ధనవంతుడు, పేదవాడు ఇద్దరూ ఏనాటికీ ఒకటి కాలేరు. అలాంటప్పుడు దేవుడు, దాసుడు ఎలా సమానం కాగలరు. అల్లాహ్‌కు ప్రాణం లేని మూర్తులు ఎలా సాటి కాగలరు ?

రెండవ ఉదా : ఏమీ మాట్లాడలేని మూగవాడు మాట్లాడేవాడు ఇద్దరూ ఏనాటికీ సమానం కాలేరు. అదేవిధంగా అల్లాహ్ మరియు ప్రాణంలేని మూర్తులు సమానం కాలేరు. ప్రాణంలేని విగ్రహాలు ఏమీ మాట్లాడలేవు, ఏమీ చేయలేవు.

కాని అల్లాహ్ (త) మాట్లాడగలడు. ఖుర్ ఆన్ అల్లాహ్ వాక్కు. ధర్మసమ్మతంగా సంపాదించమని, ధర్మ విరుద్ధంగా సంపాదించకూడదని ఆదేశించాడు. ఏకత్వాన్ని అవలంబించమని, సాటి కల్పించడానికి దూరంగా వుండమని వారించాడు. తల్లిదండ్రుల సేవచేయమని, వారికి విధేయులై వుండమని అవిధేయతకు పాల్పడకూడదని ఆదేశించాడు. విగ్రహాలు ఆదేశించనూ లేవు. వారించనూ లేవు. అందువల్ల అల్లాహ్‌ను ఆరాధించటమే సరియైనది. అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించుట మహాపాపము.

75-90 వాక్యాల వ్యాఖ్యానం :

75- తన యజమాని అనుజ్ఞలేనిదే ఏమి చేయలేని బానిస, స్వతంత్ర వ్యక్తి సమానులు కాలేరు. స్వతంత్ర వ్యక్తి తన ధనాన్ని ఖర్చు పెట్టగలడు. తన ఇష్టం వచ్చినట్లు చేయగలడు. వారిద్దరూ మానవులైనందువల్ల సమానులే. కాని ఇద్దరి పరిస్థితులు వేరు. అలాంటప్పుడు ఒక సృష్టికర్త, దాసుడు, రాతివిగ్రహాలు ఎలా సమానం కాగలరు?

వాస్తవమేమిటంటే స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే. ఎందుకంటే అనుగ్రహాలన్నీ ఆయన ప్రసాదించినవే. రాతి విగ్రహాలు స్తోత్రాలకు అర్హులు ఎలా కాగలరు? కాని చాలామంది ఈ విషయాన్ని అర్థం చేసుకోరు రెండవ ఉదా: ద్వారా అల్లాహ్కూ, విగ్రహాలకు గల వ్యత్యాసాన్ని వివరించడం జరిగింది. అల్లాహ్ విశ్వానికి సృష్టికర్త మరి ఈ విగ్రహాలు ఆయనకి ఎలా సమానం కాగలవు? విగ్రహాలను విగ్రహారాధకుడు మోస్తూ తిరుగుతాడు. అవి అతనికి భారం అయి వున్నాయి. అవి అతనికి లాభాన్ని గానీ నష్టాన్నిగానీ చేకూర్చలేవు. (తైసీరుర్రహ్మాన్)

77- అబూహురైరహ్(ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు. '' ఇద్దరు వ్యక్తులు బట్టల విషయంలో క్రయవిక్రయాలు చేస్తూనే వుంటారు. అంతలోనే ప్రళయం వచ్చేస్తుంది. ఒక వ్యక్తి ఒంటె పాలు తీసుకొని వెళ్తుంటాడు. అతను ఆ పాలు త్రాగకముందే ప్రళయం వచ్చేస్తుంది. ఇంకో వ్యక్తి తన నీళ్ళ కుండీలో నీళ్ళు నింపి త్రాగకముందే ప్రళయం వచ్చేస్తుంది. ఇంకో వ్యక్తి అన్న ముద్దను ఎత్తి దాన్ని నోట్లో వేయకముందే ప్రళయం వచ్చేస్తుంది. (బుఖారీ)

78- అంటే అల్లాహ్ (త) మిమ్మల్ని మీ తల్లుల గర్భాలనుండి తీసినపుడు మీకు మంచీ చెడు, లాభం, నష్టం ఏమీ తెలియదు. ఆయన మీకు చెవులను ప్రసాదించాడు. చెవులతో శబ్దాలు వినాలని, కళ్ళు ప్రసాదించాడు. వాటిద్వారా చూడాలని, బుద్ధిబలాన్నీ ప్రసాదించాడు. పరికించాలనీ, లాభనష్టాలను గుర్తించాలనీ, మానవుడు పెరిగే కొద్దీ వాటి సమర్థత కూడా పెరుగుతుంది. ఈవిధంగా మానవుడు యుక్త వయస్సుకు చేరకుంటే శారీరక శక్తులన్నీ కూడా పటిష్టంగా తయారవుతాయి. పరిపూర్ణమవుతాయి.

అల్లాహ్ ప్రసాదించిన శక్తులు, యుక్తులు ఆయన ఆజ్ఞాపాలన కొరకు ఉపయోగించి ఆయన్ను సంతోషపర్చాలి. వాటిద్వారా ఆయన్ని ప్రార్థించాలి, విధేయత చూపాలి. ఇవే ఆయన అనుగ్రహాలకు ఆచరణాత్మకమైన కృతజ్ఞతలు. హదీసులో ఇలా ఉంది ''నా దాసుడు వేటి ద్వారా నా సామీప్యాన్ని కోరుకుంటాడో వాటిలో అన్నిటికంటే గొప్పవి విధులు. ఇంకా అదనపు ప్రార్థన ద్వారా కూడా దాసుడు నా సామీప్యత పొందడానికి ప్రయత్నిస్తాడు. చివరికి అతన్ని ప్రేమించసాగుతాను. నేను అతని చెవి అయిపోతాను దాంతో అతను వింటాడు, నేను అతని కన్ను అయిపోతాను దాంతో అతను చూస్తాడు చేయి అయిపోతాను దాంతో అతను పనిచేస్తాడు, అతని కాలు అయిపోతాను దాంతో అతను నడుస్తాడు. ఒకవేళ అతను నన్ను అడిగితే నేను అతనికి ప్రసాదిస్తాను. అతను దేన్నుండైనా నన్ను శరణుకోరితే ననతనికి నా అభయం ప్రసాదిస్తాను. (బుఖారీ)

ఈ హదీసు గురించి కొందరు తప్పుడు భావాలు కల్పించుకొని అవ్లియాలకు దైవత్వపు లక్షణాలు, అధికారాలు వున్నాయని భావిస్తారు. హదీసు వివరం ఏమిటంటే దాసుడు నిర్మలమైన మనస్సుతో అల్లాహ్ను ప్రార్థిస్తే విధేయత చూపితే అప్పుడు అతని ప్రతిపని అల్లాహ్ ప్రీతి కొరకు అవుతుంది. అతను అల్లాహ్ ఆదేశించిన వాటినే వింటాడు. అల్లాహ్ ఆదేశించిన వాటినే చూస్తాడు. ఏ పనిచేసినా ధర్మ సమ్మతమైన వాటినే ఎంచుకుంటాడు. అల్లాహ్ ప్రసాదించిన శక్తియుక్తులను దైవ విధేయతలోనే ఖర్చు చేస్తాడు. అవిధేయతకు పాల్పడడు.

(అహ్సనుల్ బయాన్)

82– వారికి తన అనుగ్రహాలను గుర్తుచేసినప్పటికీ వాస్తవాన్ని స్పష్టపరచినప్పటికీ ఇస్లాంను వ్యతిరేకిస్తూనే వున్నారు. మీరు మీ బాధ్యతను నిర్వర్తించారు. ఇప్పుడు వారినుండి ఎలాంటి ఫిర్యాదు స్వీకరించబడదు.

83–అనుగ్రహాలకు, వరప్రసాదాలకు సృష్టికర్త అల్లాహ్‌యేనని మక్కా అవిశ్వాసులు ఒప్పుకొనేవారు. కాని ఇవన్నీ మా ఆరాధ్య దైవాల సిఫారుసు వల్ల లభించాయని అనేవారు. ఈవిధంగా వారిని చాలామంది దైవానుగ్రహాలను తిరస్కరిస్తూ అవిశ్వాసానికి పాల్పడుచున్నారు. (తైసీరుర్రహ్మాన్)

89–90 నీ పై ఈ గ్రంథాన్ని అవతరింపచేయడం జరిగిందని ఇది దైవాదేశాలను వివరంగా బోధిస్తుందని ఇంకా ఇది ముస్లింల కొరకు మార్గదర్శకత్వం కారుణ్య శుభవార్త అనియు పేర్కొనబడింది. ఎందుకంటే వారిని సాఫల్యమార్గాన నడిపిస్తుంది. దుష్టకార్యాలకు దూరంగా వుంచుతుంది. ఆ తరువాత ముస్లిములనుద్దేశించి న్యాయంగా వ్యవహరించడని, మంచి చరిత్ర కలిగియుండమని, బంధువులతో సహకరించమని, అశ్లీలతకు దూరంగా వుండమని, అన్నిరకాల చెడులకు దూరంగా వుండమని, దుర్మార్గులకు అత్యాచారాలకు దూరంగా వుండమని హితబోధ చేయబడింది.

ముస్లిములుగా మారిపోయిన వారికి ఇప్పుడు నమ్మకాలకు బదులు ఆచరణలు అగ్నిపరీక్షగా తయారయ్యారు. ఈ కారణంగానే ఈ వాక్యంలో ఆచరణాత్మకమైన జీవితపు ప్రధానాంశాలను పేర్కొనడం జరిగింది. ఒక విధంగా ఖుర్ ఆన్ గుణాలకు వ్యాఖ్యానం అవుతుంది. న్యాయం, ధర్మం సత్కార్యాలన్నింటికీ మూలం వంటిది. ఏ వ్యక్తిలో ఈ గుణం వుంటుందో అతడు పుణ్యాత్ముడుగా పరిగణింపబడతాడు. ఇహ్‌సాన్ అంటే ఉపకారం అని అర్థం. ఏమి మాట్లాడినా మంచిగా మాట్లాడాలి మన బంధువులు మన ఉపకారానికి అందరికంటే ఎక్కువగా అర్హులు. అన్నిరకాల పాపకార్యాలకు దూరంగా వుండమని ఆదేశించబడింది. ఉదా :కు వ్యభిచారం, అబద్ధం, అభాండాలు వేయడం హద్దు మీరి ప్రవర్తించడం అది ఏవిధంగానైనా సరే.

ఇలాంటి గొప్పగుణాలు తెచ్చిన గ్రంథం, ఇలా జీవితాలను తీర్చిదిద్దే గ్రంథం మార్గదర్శకం, కారుణ్యం శుభవార్త కాక మరేమవుతుంది. దాన్ని ఏ పేరు పెట్టి పిలవాలి. (తర్జుమానుల్ ఖుర్ ఆన్).

---

**91–110 వాక్యాల అనువాదం.**

(91) మీరు అల్లాహ్‌తో ఏదైనా వాగ్దానం చేసివుంటే ఆ వాగ్దానాన్ని నెరవేర్చండి. అల్లాహ్ సాక్షిగా చేసిన ప్రమాణాలను దృఢపరిచిన తరువాత భంగపరచకండి. అల్లాహ్‌కి మీ పనులన్నీ తెలుసు. 92) తాను శ్రమతో నూలు వడకి, తరువాత తానే దాన్ని ముక్కలుగా చేసిన స్త్రీలా మారకండి. మీరు మీ ప్రమాణాలను మీ వ్యవహారాల్లో పరస్పరం మోసగించుకోవడానికి పనిముట్లుగా చేసుకుంటున్నారు. ఒక జాతి ఇంకో జాతికంటే అధికంగా లాభాలు పొందడానికి. వాస్తవానికి అల్లాహ్ ఈ ప్రమాణాలద్వారా మిమ్మల్ని పరీక్షకు గురిచేస్తున్నాడు. ఆయన తప్పకుండా తీర్పు దినం నాడు మీ సమస్త

وَاَوْفُوْا بِعَهْدِ اللّٰهِ اِذَا
عٰهَدْتُّمْ وَلَا تَنْقُضُوا الْاَيْمَانَ بَعْدَ تَوْكِيْدِهَا وَ
قَدْ جَعَلْتُمُ اللّٰهَ عَلَيْكُمْ كَفِيْلًا ۚ اِنَّ اللّٰهَ يَعْلَمُ مَا
تَفْعَلُوْنَ ﴿۹۱﴾ وَلَا تَكُوْنُوْا كَالَّتِيْ نَقَضَتْ غَزْلَهَا
مِنْ بَعْدِ قُوَّةٍ اَنْكَاثًا ۚ تَتَّخِذُوْنَ اَيْمَانَكُمْ دَخَلًا

అభిప్రాయ భేదాల గురించి మీకు విశదీకరిస్తాడు. 93) ఒకవేళ అల్లాహ్ ఇదే సంకల్పించి ఉంటే ఆయన మీ అందరినీ ఒకే సమాజంగా చేసి ఉండేవాడు. కాని ఆయన తాను కోరిన వారిని వక్రమార్గానికి గురిచేస్తాడు. తాను కోరిన వారిని రుజుమార్గం చూపుతాడు. మీరు చేస్తూ వున్న వాటిని గురించి తప్పకుండా మిమ్మల్ని ప్రశ్నించడం జరుగుతుంది. 94) మీరు మీ ప్రమాణాలను పరస్పరం మోసగించడానికి సాధనాలుగా ఉపయోగించకండి. అలా చేస్తే స్థిరపడిన పాదాలు తరువాత చలిస్తాయోమో మీరు అల్లాహ్ మార్గంనుండి ప్రజలను నిరోధించిన అపరాధానికి దుష్ఫలితాలను చూస్తారేమో. శిక్షను అనుభవిస్తారేమో? 95) మీరు అల్లాహ్‌కు చేసిన వాగ్దానాల్ని స్వల్ప లాభాలకు అమ్మివేయకండి. అల్లాహ్ వద్ద ఉన్నదే మీకు అధికంగా మేలు కలిగిస్తుంది. మీరు కనుక తెలుసుకుంటే. 96) మీదగ్గరున్నదంతా ఖర్చు అయిపోయేదే. అల్లాహ్ వద్ద ఉన్నదే అసలు మిగిలి ఉండేది. సహనంతో వ్యవహరించే వారికి మేము వారి ప్రతిఫలాన్ని వారి ఉత్తమ కార్యాలకు అనుగుణంగా తప్పకుండా ప్రసాదిస్తాము. 97) పురుషుడైనా, స్త్రీ అయినా సత్కార్యాలు చేస్తే విశ్వాసి అయిన పక్షంలో మేము అతన్ని ప్రపంచంలో పరిశుద్ధ జీవితాన్ని ప్రసాదిస్తాము. ఇటువంటి వారికి వారి ఉత్తమ కార్యాలకు అనుగుణంగా ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాము. 98) మీరు ఖుర్ ఆన్ పఠనం ప్రారంభించినపుడు శాపగ్రస్తుడైన షైతాను బారినుండి అల్లాహ్ శరణు వేడుకోండి. 99) విశ్వసించి తమ ప్రభువును నమ్ముకున్న వారిపై వాడి అధికారం చెల్లదు. 100) వాడిని తమ సంరక్షకుడిగా చేసుకొని వాడి మోసానికి గురి అయి సాటి కల్పించే వారిపైనే వాడి అధికారం సాగుతుంది. 101) మేము ఒక వాక్యం స్థానంలో మరొక వాక్యాన్ని అవతరింపచేసినపుడు, అవతరింపచేస్తున్న దాని గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు. ''నీవు స్వయంగా ఖుర్ ఆన్‌ను కల్పిస్తున్నావు'' అని వారంటున్నారు. అయితే యదార్థం ఏమిటో చాలామందికి తెలియదు. 102) వారితో ఇలా పలుకు ''దీన్ని పరిశుద్ధాత్మ ఉన్నది ఉన్నట్లుగా నా ప్రభువు తరుపునుండి క్రమక్రమంగా అవతరింపచేశాడు. విశ్వాసుల విశ్వాసాన్ని పటిష్టం చేసేందుకు, జీవితానికి సంబంధించిన వ్యవహారాల్లో విధేయులకు సరియైన మార్గం

بَيْنَكُمْ اَنْ تَكُوْنَ اُمَّةٌ هِيَ اَرْبٰى مِنْ اُمَّةٍ ؕ
اِنَّمَا يَبْلُوْكُمُ اللّٰهُ بِهٖ ؕ وَلَيُبَيِّنَنَّ لَكُمْ يَوْمَ
الْقِيٰمَةِ مَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ۝ وَلَوْ شَآءَ اللّٰهُ
لَجَعَلَكُمْ اُمَّةً وَّاحِدَةً وَّلٰكِنْ يُّضِلُّ مَنْ يَّشَآءُ وَ
يَهْدِيْ مَنْ يَّشَآءُ ؕ وَلَتُسْـَٔلُنَّ عَمَّا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝
وَلَا تَتَّخِذُوْۤا اَيْمَانَكُمْ دَخَلًا ۢ بَيْنَكُمْ فَتَزِلَّ قَدَمٌ
بَعْدَ ثُبُوْتِهَا وَتَذُوْقُوا السُّوْٓءَ بِمَا صَدَدْتُّمْ عَنْ
سَبِيْلِ اللّٰهِ ۚ وَلَكُمْ عَذَابٌ عَظِيْمٌ ۝ وَلَا تَشْتَرُوْا
بِعَهْدِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ؕ اِنَّمَا عِنْدَ اللّٰهِ هُوَ خَيْرٌ
لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ مَا عِنْدَكُمْ يَنْفَدُ
وَمَا عِنْدَ اللّٰهِ بَاقٍ ؕ وَلَنَجْزِيَنَّ الَّذِيْنَ صَبَرُوْۤا
اَجْرَهُمْ بِاَحْسَنِ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝ مَنْ عَمِلَ
صَالِحًا مِّنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَلَنُحْيِيَنَّهٗ
حَيٰوةً طَيِّبَةً ۚ وَلَنَجْزِيَنَّهُمْ اَجْرَهُمْ بِاَحْسَنِ
مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝ فَاِذَا قَرَاْتَ الْقُرْاٰنَ فَاسْتَعِذْ
بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۝ اِنَّهٗ لَيْسَ لَهٗ
سُلْطٰنٌ عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَعَلٰى رَبِّهِمْ يَتَوَكَّلُوْنَ ۝
اِنَّمَا سُلْطٰنُهٗ عَلَى الَّذِيْنَ يَتَوَلَّوْنَهٗ وَالَّذِيْنَ هُمْ
بِهٖ مُشْرِكُوْنَ ۝ وَاِذَا بَدَّلْنَاۤ اٰيَةً مَّكَانَ اٰيَةٍ ۙ
وَّاللّٰهُ اَعْلَمُ بِمَا يُنَزِّلُ قَالُوْۤا اِنَّمَاۤ اَنْتَ مُفْتَرٍ ؕ
بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝ قُلْ نَزَّلَهٗ رُوْحُ
الْقُدُسِ مِنْ رَّبِّكَ بِالْحَقِّ لِيُثَبِّتَ الَّذِيْنَ اٰمَنُوْا
وَهُدًى وَّبُشْرٰى لِلْمُسْلِمِيْنَ ۝ وَلَقَدْ نَعْلَمُ
اَنَّهُمْ يَقُوْلُوْنَ اِنَّمَا يُعَلِّمُهٗ بَشَرٌ ؕ لِسَانُ الَّذِيْ
يُلْحِدُوْنَ اِلَيْهِ اَعْجَمِيٌّ وَّهٰذَا لِسَانٌ عَرَبِيٌّ
مُّبِيْنٌ ۝ اِنَّ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ۙ

చూపేందుకూ ముస్లింలకొరకు సాఫల్యం, శుభవార్తలు ఉన్నాయి. 103) ఇతన్ని ఒక వ్యక్తి నేర్పుతున్నాడు అని వారు నిన్ను గురించి అంటున్న విషయం మాకు తెలుసు. వాస్తవంగా వారు సూచిస్తున్న మనిషి మాట్లాడే భాష అన్యదేశపు భాష మరి ఇది స్పష్టమైన అరబీ భాష. 104) యదార్థంగా అల్లాహ్ వాక్యాలను విశ్వసించని వారికి అల్లాహ్ ఎన్నడూ రుజుమార్గం ప్రసాదించడు. ఇంకా వారికి వ్యధాభరితమైన శిక్ష వుంది. 105) అల్లాహ్ వాక్యాలను విశ్వసించని వారే అసత్యాలను కల్పిస్తున్నారు. అసలు వీరే అసత్యవాదులు. 106) ఎవరైనా విశ్వసించిన తరువాత బలవంతంవల్ల అవిశ్వాసిగా మారినా అతని హృదయం మాత్రం విశ్వాసం కలిగివుంటే అది వేరే విషయం కాని ఎవరైనా కోరి అవిశ్వాసాలకు పాల్పడితే ఇలాంటి వారిపై అల్లాహ్ ఆగ్రహం పడుతుంది. వారికొరకు వ్యధాభరితమైన శిక్ష ఉంది. 107) ఎందకంటే వారు పరలోకానికి బదులుగా ప్రాపంచిక జీవితాన్ని కోరుకున్నారు. నిస్సందేహంగా అల్లాహ్ కృతఘ్నులకు రుజుమార్గం ప్రసాదించడు. 108) వారి హృదయాలకు, వారి చెవులకూ, వారి కళ్ళకూ, అల్లాహ్ సీలు వేశాడు. వారే అశ్రద్ధలో మునిగి వున్నవారు. 109) ఏమాత్రం సందేహం లేదు వారే పరలోకంలో నష్టానికి గురి అయ్యేవారు 110) అత్యాచారాలు, బాధలు భరించిన తరువాత వలసపోయినవారు, దైవమార్గంలో కష్టాలను భరించిన వారు, సహనంతో వ్యవహరించిన వారు. ఆ తరువాత నీ ప్రభువు వారికొరకు నిస్సందేహంగా క్షమించేవాడుగా, కరుణించేవాడుగా ఉంటాడు.

لَا يَهْدِيْهِمُ اللّٰهُ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝١٠٤
اِنَّمَا يَفْتَرِي الْكَذِبَ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ
بِاٰيٰتِ اللّٰهِ ۚ وَاُولٰٓئِكَ هُمُ الْكٰذِبُوْنَ ۝١٠٥ مَنْ
كَفَرَ بِاللّٰهِ مِنْۢ بَعْدِ اِيْمَانِهٖٓ اِلَّا مَنْ اُكْرِهَ وَ
قَلْبُهٗ مُطْمَئِنٌّۢ بِالْاِيْمَانِ وَلٰكِنْ مَّنْ شَرَحَ
بِالْكُفْرِ صَدْرًا فَعَلَيْهِمْ غَضَبٌ مِّنَ اللّٰهِ ۚ وَلَهُمْ
عَذَابٌ عَظِيْمٌ ۝١٠٦ ذٰلِكَ بِاَنَّهُمُ اسْتَحَبُّوا الْحَيٰوةَ
الدُّنْيَا عَلَى الْاٰخِرَةِ ۙ وَاَنَّ اللّٰهَ لَا يَهْدِي الْقَوْمَ
الْكٰفِرِيْنَ ۝١٠٧ اُولٰٓئِكَ الَّذِيْنَ طَبَعَ اللّٰهُ عَلٰى
قُلُوْبِهِمْ وَسَمْعِهِمْ وَاَبْصَارِهِمْ ۚ وَاُولٰٓئِكَ هُمُ
الْغٰفِلُوْنَ ۝١٠٨ لَا جَرَمَ اَنَّهُمْ فِي الْاٰخِرَةِ هُمُ
الْخٰسِرُوْنَ ۝١٠٩ ثُمَّ اِنَّ رَبَّكَ لِلَّذِيْنَ هَاجَرُوْا مِنْۢ بَعْدِ
مَا فُتِنُوْا ثُمَّ جٰهَدُوْا وَصَبَرُوْٓا ۙ اِنَّ رَبَّكَ مِنْۢ
بَعْدِهَا لَغَفُوْرٌ رَّحِيْمٌ ۝١١٠

**వాక్యాల సంబంధం :**

వెనుకటి వాక్యాల్లో సాటి కల్పించడం ఎంత నీచకార్యమో తెలియజేయబడింది. దీనివల్ల నమ్మకాలు, సత్కార్యాలు వృధా అవుతాయి. దీనివల్ల అనేక రుగ్మతలకు గురికావడం జరుగుతుంది. మనోకాంక్షలకు, షైతాన్ అనుసరణకు గురయినా నరకానికి అర్హులవుతారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఒక విశ్వాసియొక్క నమ్మకాలకు, సత్కార్యాలకు చాలా విలువ వుంటుందని, ఎందుకంటే అతను సద్గుణాలు కలిగి వుంటాడని ప్రస్తావించబడింది. అల్లాహ్(త) విశ్వాసులకూ పరిశుద్ధ జీవితాన్నే ప్రసాదిస్తాడు.

సత్కార్యాలకు గొప్ప ప్రతిఫలం :

91-అంటే వాగ్దానం కూడా అల్లాహ్ ఆదేశమే. వాగ్దానాన్ని పూర్తిచేయండి. ప్రమాణాలపట్ల గౌరవభావం కలిగి ఉండండి. (2-224) 5-89) సాధ్యమైనంతవరకూ ప్రమాణాలు చేయకండి ఒకవేళ ప్రమాణం చేస్తే దాన్ని

పూర్తి చేయండి. ఎన్నటికీ ప్రమాణ భంగానికి పాల్పడకండి. ఒకవేళ పాపకార్యాలపై ప్రమాణం చేస్తే దాన్ని భంగం చేసి వేయండి. దాన్ని భంగపరచి దాని పరిహారం చెల్లించివేయండి. ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు. ''ఒక విషయంపై నేను ప్రమాణం చేసి ఉండి ఇంకో విషయం నాకు చాలా మంచిదని అనిపిస్తే ''ఇన్‌షా అల్లాహ్'' నేను చాలా మంచిదని అనిపించిన దాన్ని ఆచరిస్తాను. ఇంకా ప్రమాణం చేసినందుకు పరిహారం చెల్లిస్తాను. (బుఖారి)

92-మక్కాలో మతిస్థిమితం లేని స్త్రీ వుండేది. పగలంతా నూలు వడికి దారం తయారుచేసేది. సాయంత్రం దాన్ని త్రెంచివేసేది. వాగ్దానం భంగం చేసేవాడు కూడా ఇలాంటి వాడే.

బలహీన స్థితిలో కూడా వాగ్దాన భంగం చేయరాదు :

వాగ్దానాలను, ప్రమాణాలను, మోసాలకు, కుట్రలకు ఉపయోగించరాదని వారించబడింది. అధిక సంఖ్యాకులు అల్ప సంఖ్యాకులతో వాగ్దానాలు చేయడం తరువాత అవకాశం చూసి వారిపై దాడి చేయడం వంటివి ఇవన్నీ దైవ పరీక్ష రూపాలే అని బోధించబడింది. ప్రతి వ్యక్తికి తీర్పుదినం నాడు మంచీ, చెడు ఫలితాలు తప్పకుండా లభిస్తాయని ఇందులో ఎలాంటి సందేహం లేదని తెలియచేయబడింది.

94-మోసగించడానికి అసత్య ప్రమాణాలు చేయరాదని వారించబడింది. ఇది రుజుమార్గం పొందిన తరువాత మార్గభ్రష్టతకు గురి కావడం వంటిది. అసత్య ప్రమాణాలు దైవమార్గానికి దూరం చేస్తాయి. ఒక ముస్లిం ఇలా చేస్తే ముస్లిమేతరులు చూచి ఇస్లాంను తప్పుగా భావించుకుంటారు. ఇస్లాం స్వీకరించడానికి సిద్ధం కారు. అంటే ఇది ఇస్లాం స్వీకరించకుండా వారించడమే అవుతుంది. ఇటువంటి వారికి కఠినమైన శిక్ష వుంది.

95-అసత్యప్రమాణాల ద్వారా ప్రాపంచిక అల్పలాభాలను ఆశించకండి ఎందుకంటే అల్లాహ్ వద్ద ఉన్నది వీటన్నింటికంటే గొప్పది. అల్లాహ్‌ను విశ్వసించి ఆయన ఆదేశాలకు కట్టుబడి వుండే వ్యక్తికి అల్లాహ్ వద్ద అతని కొరకు ఎన్నడూ నశించని ప్రతిఫలం ఉంది.

అంటే ఈ ప్రపంచమే తాత్కాలికమైనది. ప్రాపంచిక అనుగ్రహాలు, సుఖాలు అన్నీ తాత్కాలికమైనవే. అయితే అల్లాహ్ వద్ద శాశ్వతమైన ప్రతిఫలం ఉంది. అల్లాహ్ ప్రమాణంచేసి సహనం పాటించేవారికి గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తానని వారిని క్షమిస్తానని వాగ్దానం చేస్తున్నాడు. (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

97- పరిశుద్ధ జీవితం అంటే ప్రాపంచిక జీవితం. అంటే విశ్వాసికి సుగుణాల ద్వారా, విశ్వాసం ద్వారా, దైవ భీతిద్వారా, సత్కార్యాల ద్వారా, దైవప్రార్థన ద్వారా లభించే పరిశుద్ధ జీవితం. అవిశ్వాసికి ప్రాప్తం కాదు. అవిశ్వాసి ఎల్లప్పుడు ఆందోళనకు గురయి వుంటాడు. (అల్లాహ్ సనుల్‌బయాన్)

98-ఖుర్ ఆన్ అల్లాహ్ సత్యగ్రంథం. సత్యానికి వాస్తవానికి ఒక శత్రువు తప్పకుండా వుంటాడు. దాన్ని గురించి ప్రజల్లో అపోహలు అనుమానాలు సృష్టిస్తాడు. ఖుర్ ఆన్ పఠించినప్పుడు శపించబడిన షైతాన్ నుండి అల్లాహ్ శరణుకోరు అని ప్రవక్త(స)ని అల్లాహ్(త) ఆదేశించడం జరిగింది. అందువల్ల సత్కార్యాలకు ముందు కూడా ఇలా చేయడం మంచిదిగా ''షౌకాని'' గారు అభిప్రాయపడుతున్నారు.

99-100 అల్లాహ్‌నే నమ్ముకున్న విశ్వాసులు సత్యమార్గంలో వచ్చే కష్టాలను, ఆపదలను, హింసలను భరిస్తూ సహనం పాఠిస్తారు. వారిపై షైతాను ఎటువంటి ప్రభావం చూపలేడు. వారు వాడి కోరికలను కాలరాస్తారు. వాడి కుట్రలను భగ్నం చేస్తారు. వాడి ప్రభావం కేవలం వాడిని అనుసరించే వారిపైనే వాడిని అల్లాహ్‌కు సాటి కల్పించే వారిపై, వాడిని పూజించేవారి పైనే పడుతుంది. (తైసీరుర్రహ్మాన్)

106) ఈ వాక్యం మక్కాలో ముస్లిములు తీవ్ర హింసలకు గురవుతున్నపుడు అవతరించింది. ముఖ్యంగా ముస్లిముల్లో పేద, బలహీనవర్గాలు తీవ్రహింసలకు గురయ్యారు. వారిలో అమ్మార్‌బిన్‌యాసిర్(ర) ఒకరు. అతని కళ్ళముందే అతని తండ్రి చంపబడ్డాడు. అబూజహల్ అతని తండ్రి మర్మాంగ భాగంలో బల్లెం పొడిచి హత్య చేశాడు. అతన్ని కూడా భరించలేనంతగా హింసించారు. చివరికి భరించలేక అవిశ్వాసులు కోరే వచనాలు పలికారు. ఆ తరువాత అమ్మార్‌బిన్ యాసిర్(ర) ఏడుస్తూ ప్రవక్త(స) వద్దకు వచ్చారు. జరిగిందంతా విన్నవించుకున్నారు. ''మిమ్మల్ని గురించి చెడుగా మాట్లాడే వరకు, వారి విగ్రహాల గురించి గొప్పగా ప్రసంశించేవరకు వాళ్ళు నన్ను వదల్లేదు'' అని అన్నారు. అప్పుడు ప్రవక్త(స) నీ హృదయంలో ఏముంది? అని అడిగారు. నా హృదయం విశ్వాసంతో నిండి ఉంది అని సమాధానం ఇచ్చారు. '' ఇక ముందు కూడా నీ పట్ల వాళ్ళు అలా ప్రవర్తిస్తే అలాగే చెయ్యి'' అని సలహా ఇచ్చారు. ఇది కేవలం అనుమతి మాత్రమే. తప్పని సరి కాదు. సహాబాల్లో చాలా గొప్ప దైవభీతి పరులు ఉండేవారు ప్రాణాలర్పించడానికి సిద్ధపడేవారుగానీ, అవిశ్వాసవచనం పలకడానికి సిద్ధపడేవారు కారు. ఖుబైబ్ బిన్ జైద్ అన్సారీ(ర) మొదలైనవారు. (తైసీరుల్ ఖుర్ ఆన్)

---

**111–128 వాక్యాల అనువాదం :**

(111) ప్రతిప్రాణీ తనను తాను మాత్రమే రక్షించుకునే ప్రయత్నంలో మునిగి వుండేరోజున ప్రతి ఒక్కనికి తాను చేసిన దానికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతోంది. ఎవరికీ ఏమాత్రం అన్యాయం జరుగదు. 112) అల్లాహ్ ఒక ఊరికి సంబంధించిన ఉదా: ఇస్తున్నాడు. ఆ ఊరు శాంతి, భద్రతలతో జీవితాన్ని గడుపుతూ ఉండేది. ప్రతివైపునుండి దానికి ఆహారం పుష్కలంగా చేరుతూ ఉండేది. అప్పుడది అల్లాహ్ అనుగ్రహాలకు కృతఘ్నత చూపడం ప్రారంభించింది. అప్పుడు అల్లాహ్ దాని పౌరులకు వారి అకృత్యాల రుచిని, ఆకలి, భయం అనే రూపాల్లో చూపాడు. 113) వారి వద్దకు వారి జాతినుండే ఒక ప్రవక్త వచ్చాడు. కాని వారు ఆయనను తిరస్కరించారు. చివరకు వారిని శిక్ష పట్టుకున్నది నిస్సందేహంగా వారే దుర్మార్గులు 114) ప్రజలారా! అల్లాహ్ మీకు ప్రసాదించిన ధర్మ సమ్మతమైనటువంటి పరిశుద్ధమైనటువంటి ఆహారాన్ని తినండి. నిజంగా మీరు ఆయన్నే ఆరాధించేవారయితే అల్లాహ్ కానుకలకు కృతజ్ఞత చూపండి. 115) అల్లాహ్ మీకు నిషిద్ధం చేసినవి ఇవి : సహజంగా మరణించిన పశువు, రక్తము, పందిమాంసము, అల్లాహ్ తప్ప ఇతరుల పేరు ఉచ్చరించపబడిన పశువు. అయితే ఆకలి భరించలేక, గత్యంతరం లేని పరిస్థితిలో ఎవ్వరైనా వాటిని తింటే అతడు దైవశాసనాన్ని ఉల్లంఘించే ఉద్దేశ్యం లేనట్లయితే, లేదా

يَوْمَ تَأْتِيْ كُلُّ
نَفْسٍ تُجَادِلُ عَنْ نَّفْسِهَا وَتُوَفّٰى كُلُّ نَفْسٍ
مَّا عَمِلَتْ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿١١١﴾ وَضَرَبَ اللّٰهُ
مَثَلًا قَرْيَةً كَانَتْ اٰمِنَةً مُّطْمَئِنَّةً يَّاْتِيْهَا
رِزْقُهَا رَغَدًا مِّنْ كُلِّ مَكَانٍ فَكَفَرَتْ بِاَنْعُمِ
اللّٰهِ فَاَذَاقَهَا اللّٰهُ لِبَاسَ الْجُوْعِ وَالْخَوْفِ بِمَا
كَانُوْا يَصْنَعُوْنَ ﴿١١٢﴾ وَلَقَدْ جَآءَهُمْ رَسُوْلٌ مِّنْهُمْ
فَكَذَّبُوْهُ فَاَخَذَهُمُ الْعَذَابُ وَهُمْ ظٰلِمُوْنَ ﴿١١٣﴾
فَكُلُوْا مِمَّا رَزَقَكُمُ اللّٰهُ حَلٰلًا طَيِّبًا ۖ وَّاشْكُرُوْا
نِعْمَتَ اللّٰهِ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ﴿١١٤﴾ اِنَّمَا
حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ الْخِنْزِيْرِ وَمَا
اُهِلَّ لِغَيْرِ اللّٰهِ بِهٖ ۚ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَّلَا
عَادٍ فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١١٥﴾ وَلَا تَقُوْلُوْا

అవసరానికి మించి తినకుండా ఉన్నట్లయితే నిస్సందేహంగా అల్లాహ్ క్షమిస్తాడు. కరుణిస్తాడు. 116) ఈ వస్తువు ధర్మసమ్మతం అనీ, ఆ వస్తువు నిషిద్ధం అనీ మీ నాలుకలు పలికే అసత్యపు నిర్ణయాలను తీసుకొని అల్లాహ్‌కు అబద్ధం అంటగట్టకండి. నిస్సందేహంగా అల్లాహ్‌కు అసత్యాన్ని అంటగట్టేవారు ఎంతమాత్రమూ సాఫల్యం పొందలేరు. 117) అత్యల్ప లాభం, చివరకు వారికి వ్యధాభరితమైన శిక్ష ఉంది. 118) ఇంతకుముందు మేము నీతో ప్రస్తావించిన విషయములను యూదులకు నిషిద్ధం చేశాము. వారికి అన్యాయం చేసింది మేము కాదు. వారే తమకు తామే అన్యాయం చేసుకున్నారు. 119) అయితే అజ్ఞానం వల్ల పాపం చేసిన తరువాత పశ్చాత్తాప పడి తమ ప్రవర్తనను సంస్కరించుకున్న వారిని నీ ప్రభువు నిస్సందేహంగా వీటి తరువాత క్షమిస్తాడు, కనికరిస్తాడు. 120) యదార్థంగా ఇబ్రాహీమ్ తనకు తానే ఒక సంఘం అల్లాహ్ పరమ భక్తుడు. ఆయనయందే మనస్సు నిలుపుకున్న వాడు. అతను ఏనాడూ అల్లాహ్‌కు సాటి కల్పించలేదు. 121) అల్లాహ్ అనుగ్రహాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉండేవాడు. అల్లాహ్ అతన్ని ఎన్నుకున్నాడు. అతనికి సత్యమార్గాన్ని చూపాడు. 122) ప్రపంచంలో అతనికి మంచిని ప్రసాదించాము. నిస్సందేహంగా అతను పరలోకంలో సజ్జనుల్లో ఉంటాడు. 123) తరువాత మేము నీవద్దకు ''ఇబ్రాహీము విధానాన్ని ఏకాగ్రతతో అనుసరించు అతను సాటి కల్పించేవాడు కాడు'' అనే వహీని పంపాము. 124) ఇక ''సబ్త్'' విషయం, దానికి సంబంధించిన ఆదేశాల విషయంలో విభేదించుకున్న వారిపై మేము దానిని విధించాము. వారు విభేదిస్తూ ఉన్న విషయాలను గురించి నిస్సందేహంగా నీ ప్రభువు ప్రళయంనాడు తీర్పు చేస్తాడు. 125) ప్రవక్తా! నీ ప్రభువు మార్గంవైపునకు ఆహ్వానించు, వివేకంతోనూ, చక్కని హితబోధతోనూ ప్రజలతో ఉత్తమమైన రీతిలో వాదించు. ఆయన మార్గంనుండి తప్పిపోయిన వాడెవడో, రుజుమార్గంపై ఉన్నవాడు ఎవడో నీ ప్రభువుకే బాగా తెలుసు. 126) ఒకవేళ మీరు ప్రతీకారం తీర్చుకుంటే కేవలం మీపై జరిగిన దౌర్జన్యం మేరకే ప్రతీకారం తీర్చుకోండి. ఒకవేళ మీరు సహనం పాటిస్తే,

لِمَا تَصِفُ اَلْسِنَتُكُمُ الْكَذِبَ هٰذَا حَلٰلٌ وَّ
هٰذَا حَرَامٌ لِّتَفْتَرُوْا عَلَى اللّٰهِ الْكَذِبَ ؕ
اِنَّ الَّذِيْنَ يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ
لَا يُفْلِحُوْنَ ﴿۱۱۶﴾ مَتَاعٌ قَلِيْلٌ ۪ وَّلَهُمْ عَذَابٌ
اَلِيْمٌ ﴿۱۱۷﴾ وَعَلَى الَّذِيْنَ هَادُوْا حَرَّمْنَا مَا
قَصَصْنَا عَلَيْكَ مِنْ قَبْلُ ۚ وَمَا ظَلَمْنٰهُمْ وَلٰكِنْ
كَانُوْۤا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿۱۱۸﴾ ثُمَّ اِنَّ رَبَّكَ
لِلَّذِيْنَ عَمِلُوا السُّوْٓءَ بِجَهَالَةٍ ثُمَّ تَابُوْا مِنْۢ
بَعْدِ ذٰلِكَ وَاَصْلَحُوْۤا ۙ اِنَّ رَبَّكَ مِنْۢ بَعْدِهَا
لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۱۹﴾ اِنَّ اِبْرٰهِيْمَ كَانَ اُمَّةً قَانِتًا
لِّلّٰهِ حَنِيْفًا ؕ وَلَمْ يَكُ مِنَ الْمُشْرِكِيْنَ ﴿۱۲۰﴾ شَاكِرًا
لِّاَنْعُمِهٖ ؕ اِجْتَبٰىهُ وَهَدٰىهُ اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿۱۲۱﴾
وَاٰتَيْنٰهُ فِى الدُّنْيَا حَسَنَةً ؕ وَاِنَّهٗ فِى الْاٰخِرَةِ
لَمِنَ الصّٰلِحِيْنَ ﴿۱۲۲﴾ ثُمَّ اَوْحَيْنَاۤ اِلَيْكَ اَنِ اتَّبِعْ
مِلَّةَ اِبْرٰهِيْمَ حَنِيْفًا ؕ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿۱۲۳﴾
اِنَّمَا جُعِلَ السَّبْتُ عَلَى الَّذِيْنَ اخْتَلَفُوْا فِيْهِ ؕ
وَاِنَّ رَبَّكَ لَيَحْكُمُ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا
كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ﴿۱۲۴﴾ اُدْعُ اِلٰى سَبِيْلِ رَبِّكَ
بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ وَجَادِلْهُمْ بِالَّتِىْ
هِىَ اَحْسَنُ ؕ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ
سَبِيْلِهٖ وَهُوَ اَعْلَمُ بِالْمُهْتَدِيْنَ ﴿۱۲۵﴾ وَاِنْ عَاقَبْتُمْ
فَعَاقِبُوْا بِمِثْلِ مَا عُوْقِبْتُمْ بِهٖ ؕ وَلَئِنْ صَبَرْتُمْ
لَهُوَ خَيْرٌ لِّلصّٰبِرِيْنَ ﴿۱۲۶﴾

وَاصْبِرْ وَمَا صَبْرُكَ إِلَّا بِاللّٰهِ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَلَا تَكُ فِي ضَيْقٍ مِّمَّا يَمْكُرُونَ ۝ إِنَّ اللّٰهَ مَعَ الَّذِينَ اتَّقَوْا وَّالَّذِينَ هُم مُّحْسِنُونَ ۝

నిస్సందేహంగా అది సహనం వహించే వారికే శుభం కలుగుతుంది. 127) సహనం వహించు, నీకు ఈ సహనభాగ్యం అల్లాహ్ అనుగ్రహం వల్లనే కలిగింది. వారి గురించి విచారించకు వారి పన్నాగాలకు ఆందోళన చెందకు 128) నిస్సందేహంగా అల్లాహ్ దైవ భీతిపరులతోనూ, సత్కార్యాలు చేసేవారితోనూ ఉంటాడు.

**వాక్యాల సంబంధం :**

వెనుకటి వాక్యాల్లో విశ్వాసం శుభాలను గురించి ప్రస్తావించబడింది. విశ్వాసానికి గొప్ప ప్రతిఫలం ఉందని, మనోకాంక్షలపై షైతాన్ దాడి నుండి రక్షణ ఇంకా ఖుర్ ఆన్ నుండి రుజుమార్గ భాగ్యం కలుగుతుందని పేర్కొనబడింది. ఈ వాక్యాల్లో అవిశ్వాసం పర్యవసానం విపరీతంగా ఉంటుందని, సత్యతిరస్కారానికి కఠినశిక్ష ఉందని హెచ్చరించబడింది. ఓ మక్కా ప్రజలారా! ఒకవేళ మీరు ప్రవక్తను తిరస్కరించినా, ఖుర్ ఆన్ ఏకత్వసందేశాన్ని తిరస్కరించినా, పరలోకంలో మీకొరకు నరకమే ఉంది ఇంకా ఇహలోకంలో మీ సుఖశాంతులను, ఆహారాన్నీ తగ్గించడము జరుగుతుంది. మీపై కరువు తాండవిస్తుంది. అప్పుడు ఆకలి బాధలతో చస్తారు. అల్లాహ్‌కు కృతజ్ఞతలు చూపితే క్షేమంగా ఉంచుతాడు. అల్లాహ్ కృతజ్ఞత అంటే ఆయన అనుగ్రహాలను గుర్తించాలి. అల్లాహ్(త) ముహమ్మద్(స)ను ప్రవక్తగా పంపాడు. అతన్ని గౌరవించాలి. అనుసరించాలి.

118-128 వాక్యాల వ్యాఖ్యానం :

111- అంటే ఆ ప్రళయదినాన్ని గుర్తుంచండి. ఆనాడు ప్రతివ్యక్తి తన తరుపునుండి వాదిస్తాడు. ఎవ్వరికీ ఇతరుల గురించి విచారముండదు. ఆరోజు ప్రతివ్యక్తికీ సత్కార్యాలకు అనుగుణంగా పూర్తి ప్రతిఫలం లభిస్తుంది. ప్రతిఫలం గానీ, శిక్షగానీ పూర్తిగా లభిస్తాయి. ఎవరికీ రవ్వంత అన్యాయము కూడా జరుగదు.

112- మక్కా ప్రజలు శాంతి, భద్రతలతో సుఖంగా వుండేవారు. మక్కాలో హరమ్ వెలుపలి భాగంలో ప్రజలను దోచుకునేవారు. హరమ్‌లో ప్రవేశించిన వ్యక్తి ఏవిధమైన భయానికి గానీ, ఆందోళనకు గానీ గురయ్యే వారు కాదు. నిర్భయంగా వుండేవారు. (57-28) ప్రపంచం నలు మూలలనుండి అనేక రకాల పళ్ళు మక్కాకు దిగుమతి అయ్యేవి. కాని మక్కావారు అల్లాహ్ కృతఘ్నతకు పాల్పడ్డారు అన్నిటికంటే ఉత్తమమైన ప్రవక్తను తిరస్కరించారు. (14-28-29).

అనుగ్రహాలు కురవకుండా ఆపేది కృతఘ్నత :

కృతఘ్నత పర్యవసానంగా శాంతి భద్రతలు, పుష్కలమైన ఆహారం ఆపివేయబడ్డాయి. వారిపై ఆకలి, కరువు తాండవించాయి. వారిని భయానికి ఆకలి దప్పికలకు గురిచేయడం జరిగింది. వారు ప్రవక్తను తిరస్కరించారు. ఆయనకు వ్యతిరేకంగా కుట్రలు పన్నారు. చివరకి ప్రవక్త(స) భరించలేక 7సం॥ వారు కరువుకాటకాలు రుచి చూడాలని శపించారు. ప్రజల వద్ద వున్న ధనం అంతా అయిపోయింది. ఒంటెల చర్మాలు తినవలసి వచ్చింది. చివరికి ప్రవక్త(స) మక్కా జయించడం జరిగింది.

మక్కా ప్రజలు అల్లాహ్ ఉపకారాలను ధిక్కరించారు (164/3) (65/11-15) (2/151) అల్లాహ్ వారి శాంతిని అశాంతిగా, భద్రతను భయంగా సంపన్నతను ఆకలిగా మార్చివేశాడు. ఆకలితో అలమటిస్తున్న విశ్వాసులు సంపన్నులుగా మారిపోయారు. వారి హృదయాలనుండి అవిశ్వాసుల భయం అదృశ్యమయింది. వారి స్థితి గతులన్నీ మారిపోయాయి. (అల్‌ఫజలుల్ కబీర్)

అనేకవిధాలుగా పశువులపై అల్లాహ్‌ను వదలి ఇతరుల పేర్లను ఉచ్చరించడం జరుగుతుంది. ఇతరుల సాన్నిహిత్యం పొందడానికి జబహ్ చేయబడుతుంది. జబహ్ చేస్తున్నప్పుడు కూడా వారి నామాన్నే ఉచ్చరించడం అతన్ని సంతోషపరచడానికి, ఇతరుల సాన్నిహిత్యమే కాని పశువును అల్లాహ్ పేరుమీదే జబహ్ చేయడం జరుగుతుంది. ఇది సమాధి పూజారుల్లో సర్వసామాన్యంగా ఉంది. వీరు పశువులపై మహాపురుషుల పేర్లను ఉచ్ఛరిస్తారు. ఉదా: ఈ గొర్రె ఫలానా పీర్ సాహెబ్‌ది, ఈ ఆవు ఫలానా పీర్ సాహెబ్‌ది మొదలైనవి. వీటిని బిస్మిల్లాహ్ అన్న తరువాతే జబహ్ చేస్తారు. ఏవిధంగా చూసినా ఈ మార్గాలన్నీ నిషిద్ధాలే. ఇతరుల పేర్లు ఉచ్ఛరించబడిన జంతువులు బిస్మిల్లాహ్ పఠించి జబహ్ చేసినా అది నిషిద్ధమే. (బైజావీ). ఒక ముస్లిం ఇతరుల సాన్నిహిత్యం పొందడానికి పశువును జబహ్ చేస్తే అతను మార్గభ్రష్టత్వానికి గురవుతాడు, ప్రఖ్యాత పుస్తకం ''దుర్రెముఖ్తార్''లో ఇలా ఉంది. ''పాలకుల, మహాపురుషుల గౌరవార్థం పశువును జబహ్ చేయడం నిషిద్ధం. జబహ్ చేసేటపుడు ''బిస్మిల్లాహ్'' పఠించినాసరే (కితాబుజ్జబాయిహ్, ఫతావాషామీ)

మందిరాల్లో, విగ్రహాలవద్ద జబహ్ చేయడం, సూరేమాయిదాహ్‌లో నిషిద్ధాల గురించి ప్రస్తావించబడింది. హదీసుల్లో కూడా వివరించబడింది. దేవాలయాల్లో, విగ్రహాలవద్ద జబహ్ చేయబడిన జంతువులు నిషిద్ధం. అక్కడికి తీసుకొని వెళ్లి జబహ్ చేయడం వారిని సంతోషపర్చడంకొరకే. ఒక హదీసులో ఇలా ఉంది. '' ఒక వ్యక్తి వచ్చి ప్రవక్త (స) తో ఇలా అన్నాడు ''బవానా స్థానంలో ఒంటె జబహ్ చేస్తానని మొక్కుబడి చేసుకున్నాను 'ప్రవక్త (స) ఇలా ప్రశ్నించారు ''అక్కడ అజ్ఞాన కాలంనాటి విగ్రహాలు ఏవైనా ఉండేవా''? ప్రజలు లేవని సమాధానం ఇచ్చారు. మళ్ళీ ప్రవక్త(స) ఇలా ప్రశ్నించారు. ''అక్కడ పండుగలు ఏవైనా జరుపుకునేవారా?'' ప్రజలు దానిక్కూడా లేదని సమాధానమిచ్చారు. అప్పుడు ప్రవక్త(స) ఆ వ్యక్తితో మొక్కుబడి చెల్లించుకోవచ్చని ఆదేశించారు. (అబూదావూద్)

తెలియవచ్చిందేమిటంటే విగ్రహాలు తొలగించబడిన తరువాత కూడా ఆ ప్రదేశాల్లో పశువులను జబహ్ చేయడం నిషేదించబడింది. మరి అలాంటప్పుడు విగ్రహాల వద్ద మందిరాల్లో, దేవాలయాల్లో జబహ్ చేయించడం ఎంతటి మహాపరాధమో తెలుస్తుంది. (అహ్‌సనుల్‌బయాన్)

119- అల్లాహ్(త) ముస్లిం అపరాధుల పట్ల ఉపకారం చేస్తూ ఎవరు పశ్చాత్తాపం చెంది క్షమాపణ కోరుతారో వారిని క్షమిస్తానని ఆదేశిస్తున్నాడు. ఇంకా ఎవరు పాపం చేసిన తరువాత పశ్చాత్తాపం చెంది, తన్ను తాను సంస్కరించుకుంటాడో అంటే చెడు మార్గాలకు దూరమయి సత్కార్యాలను అవలంబిస్తాడో అల్లాహ్(త) అతని ఈ అపరాధం తర్వాత అతనిని క్షమించి వేస్తాడు. కరుణిస్తాడు. (అల్‌ఫజీలుల్ కబీర్)

125- ప్రజలను వివేకం ద్వారా అల్లాహ్ మార్గంవైపు ఆహ్వానించమని ఆదేశించడం జరిగింది. ఖుర్ఆన్, హదీసుల్లో ఉన్న ప్రజలను హెచ్చరించే బోధనలు, ప్రజలకు గుణపాఠాలు నేర్పే సంఘటనలను వినిపించాలి. వాటిద్వారా ప్రజలకు హితబోధచేయాలి. వారితో మంచిగా, అణుకువతో మాట్లాడాలి. తియ్యగా మాట్లాడాలి. (46/29) అల్లాహ్(త) మూసా(అ) హారూన్ (అ) ని ఫిరఔన్ వద్దకు పంపినపుడు అణకువతో మంచిగా మాట్లాడమని ఉపదేశించాడు. (20/44)

ప్రజలను రుజుమార్గంవైపు ఆహ్వానించమని, వారిలో ధిక్కారణకు గురి అయ్యేవారి గురించి విచారించవద్దని, మీ బాధ్యత కేవలం సందేశం అందజేయడమే తప్ప వారిని బలవంతంగా రుజుమార్గం పై తీసుకురావడం కాదు. మా బాధ్యత కూడా తీసుకోవడమే. (28/56) (2/272) అని ఉపదేశించబడింది.